తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
15 ఆగష్టు 2025
పేజీలు : 8






## కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ నుండి బస్టాండ్ వరకు మాస్ క్యాండిల్ ర్యాలీ

**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 14 (జనంసాక్షి) :** కేంద్ర ఎన్నికల సంఘంతో కుమ్మక్కై బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడి ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఇండియా కూటమి నేత దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించడంతో పాటు దేశ వ్యాప్తంగా నిర్వహించదలిచిన మూడు దశల ఉద్యమంలో భాగంగా గురువారం రోజు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ నుండి బస్టాండ్ వరకు మాస్ క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరుకాగా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్ బాబు తో పాటు పలువురు నేతలు హాజరైనారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ...

మిగతా 12లో

## రన్నింగ్ లారీ దోపిడీ కేస్ చేదన
# మధ్యప్రదేశ్ ముఠా ముగ్గురి అరెస్ట్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)**
కామారెడ్డి హైవేలో రన్నింగ్ లారీ దోపిడి కేసును పోలీసులు చేదించి మధ్యప్రదేశ్ కు చెందిన ముగ్గురు ముఠాను అరెస్ట్ చేశారు..గత నెల ఇలా 2025 జూలై 11 న ఉదయం కామారెడ్డి జిల్లా లోని దేవున్పల్లి పోలీసు స్టేషన్ పరిదిలోని, %చీఎ%-44 రోడ్డుపైన కొందరు వ్యక్తులు బైక్ పై వచ్చి, నిజామాబాదు వైపు వెళ్తున్న రన్నింగ్ లారీ కంటైనర్ లోకి చొరబడి ఫోన్ లు మరియు హెడ్ సెట్ లు దొంగిలించిన విషయమై దేవునిపల్లి పోలీస్ స్టేషన్ నందు (%జతీ.చీశీ.350/2025 ఖ/ఎవఎ 309(2), 309(4) దీచీూ%) నమోదు అయిన ఫిర్యాదు నిమిత్తం ఇట్టి కేసులో ఎస్పీ ఉత్తర్వుల మేరకు ఏ ఎస్ పి. అట్టీ కేసులను చేధించుటకై 2 స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతంగా చేసి, అట్టి దొంగతనం చేసిన అంతరాష్ట్ర ముఠా లో గల ఐదుగురిలో ముగ్గురిని పట్టుకోవడం జరిగినది. వారిని విచారించగ హైవే రోడ్డుపైన వెళ్తున్న రన్నింగ్ లారీని పరిశీలించి అట్టి లారీని వెనకాలే బైక్ పైన ఫాలో అయ్యి, బైక్ పై లారికి దెగ్గరగా వెళ్లి, కంటైనర్ లారీ యొక్క సీల్ లను కట్టర్ల తో సీల్ కట్ చేసి, లారిలోకి చొరబడి లారిలోని విలువైన మొబైల్స్ మరియు హెడ్ సెట్స్ లను దొంగిలించారు, లారీ డ్రైవర్ లారీ ఆపగా, వెంటనే చాకుతో లారీ డ్రైవర్ ను బెదిరించినారు, ఇదివరకు కూడా దొంగతనం కేసుల్లో చాలా సార్లు జైళ్లకు వెళ్ళి వచ్చారు. హైవే రోడ్డుపైన రన్నింగ్ లారీనలనే టార్గెట్ చేసి అందులోకి చొరబడి అందులో నుండి విలువైన వస్తువులను, మొబైల్ ఫోన్ లను దోచుకుంటున్నట్లుగా ముఠా సభ్యులు వారు చేసిన నేరాన్ని అంగీకరించినారు.అట్టి ముఠా సభ్యుల మధ్యప్రదేశ్ రాష్ట్రం దివాస్ జిల్లాకు చెందిన A1) ప్రదీప్ హుడా , A2) విమల్ సిసోడియా A) రితిక్ ఝూంజ, తండ్రి: బలరాం ఝూంజ, వయస్సు: 26, కులం: కంజర్ భట్ ఎస్టీ, వృత్తి: కూలీ, నివాసం: ఇంటి.నెం.42, దానిఘటి పోస్ట్, అర్లవాడ, దేవాస్ జిల్లా, మధ్య ప్రదేశ్ రాష్ట్రం, A4) మాల్వియా దీపక్ కుమార్ అలియాస్ దీపక్, తండ్రి రాజారం, వయస్సు: 30, కులం: మాల్వియ ఎస్సీ, వృత్తి: డ్రైవరు నివాసం: ఇంటి నెం.35,వార్డ్ నెం14, అర్నియా , ఫద్ద ,సుంకోచ్ తాలూకా ,దేవాస్ జిల్లా,

మిగతా 12లో

# ఎగువ మానేరు ప్రాజెక్ట్‌ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

## ప్రస్తుతం నీటి నిలువ, ఇన్ ఫ్లో తదితర అంశాలపై ఆరా



**గంభీరావుపేట, ఆగస్టు 14 (జనంసాక్షి):**
భారీ వర్ష సూచన నేపథ్యంలో గంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో నీటి నిలువ ఎంత ఉంది? ఇన్ ఫ్లో ఎంత ఉంది? ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత ఉందో? అని నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం రెండు టీఎంసీలని ప్రస్తుతం 1.3 టీఎంసి నీళ్లు ఉన్నాయని ఎగువ నుంచి 400 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లోగా వస్తుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వరద ఇలాగే కొనసాగితే పది రోజుల్లో ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండుతుందని వారు తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో మొత్తం 13 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తుందని, ఎడమ కాలువ కింద 700 ఎకరాలు, కుడికాలువ కింద 12 వేలకు పైన ఎకరాలు సాగు అవుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డ్యామ్ గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమయంతో అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. డ్యామ్ పూర్తిస్థాయిలో నిండితే ఎక్కువైన నీటిని కాలువల ద్వారా విడుదల చేయాలని సూచించారు. ఇక్కడ జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, ఈఈ ప్రశాంత్ కుమార్, నర్సింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఒత్తిడికి తలొగ్గిన ప్రభుత్వం

- కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసిన కాంగ్రెస్
- గాయత్రి పంపు హౌస్ వద్ద మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పూజలు



**రామడుగు(జనంసాక్షి):**
బీఆర్ఎస్ ఒత్తిడికి తలొగ్గిన ప్రభుత్వం కాళేశ్వరం పంపులను ప్రారంభించిందని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. బుధవారం కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక మైన లింక్-2ను ప్రారంభించింది. నంది, గాయత్రి పంప్ హౌస్ ల్లోని మోటర్లను ఆన్ చేసి, ఎల్లంపల్లి నుంచి శ్రీరాజరాజేశ్వర జలాశయానికి గోదావరి జలాల తరలింపును చేపట్టింది. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి గాయత్రి పంపు హౌస్ వద్ద పూజలు నిర్వహించన అనంతరం అయన మాట్లాడుతూ కఈ ఏడాది ఇప్పటివరకు ఎసా న్రెస్పీ నిండలేదని పూర్తిస్థాయి నీటిమట్టం 80.5 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 45 టీఎంసీల జలాలే ఉన్నాయని, మిడ్ మానేరు, ఎల్ఎండీల్లోనూ జలాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని అన్నారు. ప్రధాన గోదావరిలో ప్రవాహాలే లేకుండా పోయాయని, మరోవైపు, ప్రాణహితలో లక్షల క్యూసెక్కులు

మిగతా 12లో



## హామీలను విస్మరిస్తున్న గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు

### సీఐటీయూ ఆర్జీ-2 బ్రాంచి కార్యదర్శి ప్రవీణ్ కుమార్




**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 14 (జనంసాక్షి) :** సింగరేణిలో కార్మికుల హామీలను గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, ప్రాతినిధ్యం సంఘం ఐఎన్టీయూసీ విస్మరించాయని సీఐటీయూ ఆర్జీ-2 బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువగా ఉందని, కార్మిక సంఘాలలోని పెద్ద నాయకత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తూ, గుర్తింపు సంఘముపై ప్రాతినిధ్య సంఘము, ప్రాతినిధ్య సంఘంపై గుర్తింపు సంఘము ఒకరిపై ఒకరు రాజకీయ జోక్యం ఎక్కువగా ఉందన్నారు. ఈ రెండు సంఘాలు రాజకీయ జోక్యంతోనే పనిచేస్తున్నాయన్నారు. ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడంతో పాటు కార్మికులను నయవంచనకు గురి చేస్తున్నారన్నారు. వెంటనే కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిచో సిఐటియుగా రాబోవు రోజుల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి కార్మికులకు న్యాయం జరిగే విధంగా ఉద్యమాలు చేసి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం కొరకు కార్మికులందరికీ ఐక్యం చేయాల్సిన అవసరం ఉందని కార్మికుల తరఫున ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కార్మికులకు ఇచ్చిన హామీలను మరిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు బాధ్యతలో ఎటువంటి లోటుపాట్లు ఉండ కుండా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్, బీస రాంప్రసాద్, నరసింహ, భూమయ్య, లక్ష్మీరాజం, సాంబరావు, సారంగం, వినేష్, శ్రవణ్, వినయ్ రాజ్, జగదీష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## బచపన్ పాఠశాలలో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 14 (జనంసాక్షి) :** పట్టణములోని బచపన్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. గురువారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన శ్రీ కృష్ణుడికి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయ కొట్టి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎం సుధారాణి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడు ధర్మానికి న్యాయానికి ప్రతీకయని, తల్లి ప్రేమకు గొప్ప నిర్వచనమని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెదలాలని, పలు పూజా కార్యక్రమాలను విధిగా చేపట్టి భగవంతునికి అనుసంధానం కావాలని ఆయుషు పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు పరమాత్ముడైన శ్రీకృష్ణుని బోధనలను, శ్రీకృష్ణుడు, అర్జునుల మధ్య జరిగిన సంభాషణ తెలుపబడిన భగవద్గీతను ప్రతి ఒక్కరు పఠించాలని సూచించారు. శ్రీ కృష్ణాష్టమిని ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుకుంటారని తెలుపుతూ ఉత్సాహానికి ఆప్యాయతకు మారుపేరుగా నిలుస్తున్న శ్రీకృష్ణాష్టమి అత్యంత భక్తి శ్రద్ధలతో కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య నిర్వహిస్తారని తెలిపారు. పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి ఉట్టి విద్యార్థులచే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నసీమా బేగం, కావ్య, శృతి, సంధి ప్రవంతి, మమత, వాసీమా, శైలజ, లతాశ్రీ, హారిక, అనుషా, మాధవి, సంధ్యా, పీఈటీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**రాయికల్ ఆగస్టు14:( జనం సాక్షి):**రాయికల్ పట్టణ సంఘమిత్ర యూత్ నూతన కార్యవర్గాన్ని గురువారం రోజున సంఘ సభ్యుల సమ క్షంలో ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా జిల్లాల సుధాకర్ రెడ్డి, ఉపా ధ్యక్షుడిగా పటేల్ శివారెడ్డి,కోశాధికారిగా పాలదుగు విజయ్ కేతన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జిల్లాల సూర్యం రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గణపతి దుర్గ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పటేల్ గోపాల్ రెడ్డి, పాతూరి సురేష్ రెడ్డి, జిల్లాల గంగారెడ్డి,పటేల్ గంగా రెడ్డి, జితేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఓసిపి-3 సిహెచ్‌పీ, ఏరియా వర్క్‌షాప్‌లో మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ సమావేశం



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 14 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశాల ఈ నెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు అన్నీ గనులలో కంపెనీ స్థితి గతులను గురించి, ప్రస్తుత సంవత్సర ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పాదకత, పరికరాల వినియోగం, ఖర్చు, ఏరియాలో, కంపెనీలో ఉత్పత్తి స్థితి మొదలైన అంశాలపై ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకొనుటకు ఓసిపి-3 సిహెచ్పి, ఏరియా వర్క్‌షాప్‌లో గురువారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశములో 2025-26 సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, కంపెనీ లక్ష్యాలు, భూగర్భగనుల యంత్రముల వినియోగం, ఉపరితల గనుల భారీ యంత్రముల వినియోగం, సింగరేణి సంస్థలో అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలి? తదితర అంశాలపైన మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఉద్యోగుల నుండి వారి అభిప్రాయాలు, సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది. ఓసిపి-3 సిహెచ్పిలలో బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వినియోదారునికి నాణ్యమైన బొగ్గును అందించాలని అలాగే ఏరియా వర్క్‌షాప్‌నందు యంత్రాల వీడి బాగాలు మరమత్తులు త్వరితగతిన పూర్తి చేసి ఉత్పత్తికి విఘాతం కలుగకుండా చూడాలని ఎస్ఓటుజీఎం ఎస్.సంతోష్ కుమార్ అన్నారు. మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఎస్ఓటుజీఎం ఎస్.సంతోష్ కుమార్, ఏరియా ఇంజినీర్ సుజన్ మెహ్రా, డిజిఎం (పర్సనల్) పి.అరవింద్ రావు, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర ఉన్నారు. ఈ సమావేశంలో డీజీఎం వర్క్‌షాప్ వెంకటరాంరెడ్డి, సిహెచ్పి ఇంచార్జ్ ఏవి.శ్రీనివాస్, యూనియన్ నాయకులు సాంబశివరావు, ఫిట్ సెక్రెటరీలు నారాయణ, సెగ్గం శంకర్, ఓసిపి-3 సిహెచ్పి, ఏరియా వర్క్‌షాప్ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలి



**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 14 (జనంసాక్షి) :** బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 ఏరియాలోని ఓ.సి.-1 ఉపరితలగని సైట్ ఆఫీస్ నందు గురువారం నిర్వహించిన ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంస్థ నిర్దేశించుకున్న 72మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అన్నారు. ఈ సమావేశంలో భాగంగా సింగరేణి సాధిస్తున్నటువంటి ప్రగతి, నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి చేపినటువంటి ప్రణాళికల గురించి సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా సంస్థ అభివృద్ధికి సంబంధించి పలువురు ఉద్యోగులు ఇచ్చినటువంటి సలహాలు, సూచనలను సంబంధిత అధికారులు స్వీకరించారు. ఈ సమావేశంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.తిరుపతి రావు, గద్దం తిరుపతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఐఈడీ డిజిఎం కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, మేనేజర్ పాపయ్య , సంక్షేమ అధికారి సాయి స్వరూప్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే : అభివృద్ధి సాధ్యమవుతుంది

### జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము



**రాయికల్ ఆగస్టు14 (జనం సాక్షి ):**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీపూర్ నందు వాటర్ ప్లాంట్ మరియు బాస్కెట్బాల్ కోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాధికారి కే. రాము మాట్లాడుతూ.... ఏ ఒక్కరితో అభివృద్ధి సాధ్యం కాదని అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. 2024- 25 10వ తరగతి బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులు చందాలు వేసుకొని పాఠశాలలో విద్యార్థుల కొరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు. అలాగే బాస్కెట్బాల్ కోర్టు ఏర్పాటుకు పూర్తిస్థాయిలో సహకరించిన గొడ్డంట్ల రాజగోపాల్, మ్యాలపు మురళి ను ప్రత్యేకంగా డీఈఓ అభినందించారు. ఈ పాఠశాలకు అభివృద్ధి కొరకు గతంలో సహకరించిన వారి విధంగానే భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. కలిసికట్టుగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందాన్ని డీఈవో అభినందించారు. తదనంతరం దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్ ,దాతలు గొడ్డంట్ల రాజగోపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,గత సంవత్సరం 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు వైద్యరంగంలో సేవ పరువడు



**ముస్తాబాద్ ఆగస్టు 14( జనం సాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన బాల బహ్మం 1987 నుంచి ముస్తాబాద్ లో పీపుల్ హాస్పిటల్ లో రక్త పరీక్ష నిపుణులుగా పనిచేసి నిరుపేదలకు ఉచిత సేవలు అందిస్తు పేదవాళ్లకు తక్కువ ఖరీదు కు సేవలు చేస్తూ పేదవాళ్ల కోసమే నేను చదువుకున్న నిరుపేద విద్యార్థులు సామాన్య ప్రజలకు, ఉచిత సేవలు చేస్తూ చెప్పడానికి గర్విస్తున్నాను వైద్యరంగంలో నాకు శంకర్ డాక్టర్ దగ్గరలో పని చేస్తే సేవాభావం కలిగిన శంకరాక్టర్ శిష్యులైనందుకు నాకు కూడా శివభావము రావడం జరిగింది, 19 87 లో ప్రజలకు పీపుల్ ఆస్పత్రి లో ద్వారా సేవలు అందిస్తూ, పనిచేయడం జరిగింది అందులో రక్త పరీక్షా నిపుణులుగా పేదవాళ్లకు తక్కువ రేటు కెమికల్ ఛార్జికి కెమికల్ రేట్లకే తీసుకొని వాళ్లందరికీ రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది పేదవాళు వస్తే డబ్బులు లేకుండా కూడా సర్వీస్ చేసినటువంటి మనసున్న మహారాజు బాలబ్రహ్మం ల్యాబ్ టెక్నీషియన్ అలాగే వాళ్ళ దగ్గర పని చేసిన ప్రభుత్వ ఉద్యోగం కూడా సంపాదించుకోవడం జరిగింది కాంటాక్ట్ బేసిక్ లో అక్కడ కూడా ఎన్నోసార్లు గర్భిణీ స్త్రీలకు సర్వీస్ అందించడం జరిగింది కరోనా సమయంలో తన ప్రాణాన్ని లెక్కుచేయకుండా ఉచితంగా మందులు అందిస్తూ, ప్రభుత్వ ప్రభుత్వ దవాఖాన ద్వారా సేవలు చేస్తూ 200 మందికి సేవలందించారు, వారి ప్రాణాలను కూడా కాపాడారు, పేద ప్రజలు అభినందించారు, వాళ్లకు మరో ధైర్యాలు ప్రసాదించి ప్రాణాలు ఆపదంలో కీలక పాత్ర పోషించారు , హాస్పిటల్లో కాంటాక్ట్ బేసిక్ లో పనిచేసి అక్కడ తిమ్మాపూర్, పిఏసి రామప్పపేట పిఏసి పుల్లూరు, పిఎస్సి అలాగే దుబ్బాక శ్రీ ఎస్సీ లో కూడా నా సేవలు అందుకున్నారు, ప్రతి ఒక్కరు డాక్టర్లు ప్రతి ఒక్క డాక్ట ర్లు అభినందించారు, ముసాబాద్ డాక్టర్లు సిద్దిపేట డాక్టర్లు అలాగే మెదక్ జిల్లా డాక్టర్లు కూడా అభినందించారు, 2015లో ఉత్తమ అవార్డు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చేతులమీకి కలెక్టర్ ఆఫీసులో అవార్డు పొందడం జరిగింది, 2024 లో హైదరాబాదులో రవీంద్ర భారతి లో తెలుగు సాహితీ సమస్త వాళ్ళ ద్వారా ఉత్తమ వైద్య పారామెడికల్ అని అభినందించి అవార్డు అందించారు, గాంధీ మెడికల్ కాలేజీలో ఎన్నో బిఎల్ఎస్ఏపిఎల్ ముస్తాబాద్ లో ఉత్తమ డాక్టర్ గా పేరు వచ్చింది తెలంగాణ రాష్ట్రంలో వివిధ వలల సేవా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల కలెక్టర్ల చేతులమీకి అవార్డులు తీసుకోవడం జరిగింది రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు అభినందించారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**ముస్తాబాద్ ఆగస్టు 14 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండల పోతుగల్ గ్రామ లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు లు పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అనమేని రాజు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందజే యడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ ఇంది రమ్మ కమి టీ మెంబర్లు మామిండ్ల ఆంజనేయులు, మెరుగు కిరణ్ , గ్రామయూత్ అధ్యక్షులు కేసుగాని చంద్రమౌళి, పోతుగల్ గ్రామ మహిళా విభాగం అధ్యక్షులు కేసుగాని సంతోష, కాంగ్రెస్ కార్యక ర్తలు,తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



ముస్తాబాద్ ఆగస్టు 14 (జనం సాక్షి):ముస్తాబాద్ మండల కేంద్రంలో మహర్షి విద్యాలయంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది , విద్యార్థుల పాటలు కోలాటం విన్యాసాలు పలువురుని ఆకర్షించినాయి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెరుగు అంజా గౌడ్ ,ప్రధాన కార్యదర్శి ఆరుట్ల మహేష్ రెడ్డి ,ఉపాధ్యక్షులు దాకూరి నాగరాజు కోశాధికారి కాల్వ బాలాజీ, గోపిశెట్టి సంతోష్ సలహాదారులు గందె రమేష్, కోయ రాము , మార్చి పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేలా చర్యలు

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 14:(జనంసాక్షి).** జిల్లాలోని బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.గురువారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నేషనల్ స్కాలర్ షిప్ స్కీమ్ క్రింద కార్మికుల పిల్లలకి అందించే ఉపకార వేతనాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, కేంద్ర కార్మిక శాఖ ద్వారా బీడీ కార్మికులు, లైమ్ స్టోన్ %&% డోలో మైట్ ఖనిజాల కార్మికులు, మైకా మైనింగ్ కార్మికులు, ఐరన్ ఓర్ , క్రోమ్ ఓర్ మైనింగ్ కార్మికులు, సినీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల జిల్లా పరిధిలో బీడీ కార్మికుల పిల్లలందరికీ ఉపకార వేతనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. 6 నెలల పాటు బీడీ కార్మికులుగా పని చేసిన వారు, వార్షిక ఆదాయం 1,20,000 లోపు ఉన్న వారు ఈ పథకానికి అర్హులుగా ఉంటారని అన్నారు. నేషనల్ స్కాలర్ షిప్ క్రింద 1 నుంచి 4వ తరగతి చదివే పిల్లలకు వెయ్యి రూపాయలు, 5 నుంచి 8వ తరగతి చదివే పిల్లలకు 1500, 9 నుంచి 10వ తరగతి చదివే పిల్లలకు 2 వేల రూపాయలు, ఇంటర్ పిల్లలకు 3 వేల రూపాయలు, డిగ్రీ, పిజి డిప్లమా కోర్సుల చదివే పిల్లలకు 6 వేల రూపాయలు, ఐటిఐ పాలి టెక్నిక్ చదివే పిల్లలకు 8 వేల రూపాయలు, ప్రొఫెషనల్ డిగ్రీ కోర్సులు చేసే పిల్లలకు 25 వేల రూపాయల ఉపకార వేతనం అందుతుందని అన్నారు. 1 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఆగస్టు 31 లోపు, ఇంటర్ పై చదువు చదివి విద్యార్థులు అక్టోబర్ 31 లోపు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా లోని బీడీ కార్మికుల పిల్లలందరూ ప్రీ మెట్రిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తులు ఆగస్టు 31 లోపు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు అర్హత గల బీడీ కార్మికుల పిల్లలందరూ %scholarships.gov.in% , జాతీయ స్కాలర్షిప్ కోర్ట్ నందు దరఖాస్తుల సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. సమావేశంలో కేంద్ర ఉప సంక్షేమ కమిషనర్ సాగర్ ప్రధాన్ సీనియర్ మెడికల్ ఆఫీసర్లు కేంద్ర సంక్షేమ ఆసుపత్రి డా.మహేందేర్, డా.మధుకర్, డా.వెంకటేష్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్ జిల్లా పంచాయతీ అధికారి షరీఫుద్దీన్ అదనపు డిఆర్డిఏ శ్రీనివాస్ ఎంపీడీవోలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడి ఘనంగా పుట్టినరోజు వేడుక

## బర్త్‌డే శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ లి



**కథలాపూర్,ఆగస్టు 14 (జనం సాక్షి)** కథలాపూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పుట్టినరోజు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది, మరియు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాయితీ నాగరాజుకి శాలువ సత్కారం చేసి, మిఠాయి తినిపించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అలాగే ఆర్ జె అసోసియేట్స్ ఆర్కిటెక్స్, ఇంజనీర్స్ కన్స్ట్రక్షన్స్, ను ప్రారంభించారు అనంతరం ఎమ్మార్వో తో మాట్లాడుతూ గ్రామాలలో ప్రతిష్టాత్మకంగా నిర్మితమవుతున్న ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక, అలాగే బరంతి మట్టి విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు, ఇట్టి ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, రాష్ట్ర కార్యవర్గ పిసిసి సభ్యుడు తొట్ల అంజయ్య, కథలాపూర్ మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, వైస్ చైర్మన్పులి శిరీష హరి ప్రసాద్, మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేగ్గరపు శ్రీహరి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ రెడ్డి, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, వెలిచాల సత్యనారాయణ, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు కాశవత్రి వంశీ, ఎస్సీ సెల్ పంబాల శంకర్, బీసీ సెల్ లింగ గౌడ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ కూన అశోక్,గడ్డం స్వామి రెడ్డి,తలారి మోహన్, లింగారావు, అంగ మహేష్, మూదం శేఖర్, బోదాసు నరసయ్య,తిరుపతి, అలాగే మండల స్థాయి గ్రామస్థాయిలో వివిధ హోదాలు కలిగిన నాయకులు కార్యకర్తల మధ్య పుట్టినరోజు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

# రెడ్డి కులసంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం



**కథలాపూర్, ఆగస్టు 14( జనం సాక్షి)** కథలాపూర్ మండల కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రి కరీంనగర్ ఆధ్వర్యంలో రెడ్డి కులస్థులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 300 మందికి ఆసుపత్రి జనరల్ ఫిజిషియన్ వైద్యులు డాక్టర్ నాగరాజు, ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ వేణుగోపాల్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ,2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ.ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో నాగం భూమన్న రెడ్డి కుల సంఘం సభ్యులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి కిషన్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, ముస్కు శ్రీనివాస్ రెడ్డి,గడ్డం శేఖర్ రెడ్డి మామిడిపెల్లి శ్రీనివాస్ రెడ్డి పుండ్ర జనార్ధన్ మరియు ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, సాయితేజ, కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు అరుదైన గౌరవం దక్కడం సంతోషకరం

### ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ



**ముత్తారం ఆగస్టు14(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో అహర్నిశలు శ్రామిస్తూ ఇతర దేశాల నుండి రాష్ట్రానికి అనేక పెట్టుబడులు తీసుకువస్తున్న ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు ఇండియా 100 మోస్ట్ ఇన్ ఫ్లూ యూనియల్ పీపుల్ ఏఐ జాబితాలో చోటు దక్కడం చాలా గర్వకారణమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు తోపాటు మంథని నియోజకవర్గ ప్రజల అభివృద్ధి పరుచడం కోసం రెండు సంవత్సరాలుగా మంత్రి శ్రీధర్ రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడం కోసం శ్రామిస్తున్న మంత్రికి ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలకు చేస్తారుస్తూ మంథని నియోజకవర్గానికి అభివృద్ధి చేయాలని ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తెలిపారు.

## ఇంటింట జాతీయ జెండా ఎగరాలి



**గాంధారి, ఆగస్టు (జనం సాక్షి)**ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆదేశాల మేరకుగత కొద్ది సంవత్సరాల నుండి హర్ గార్ తిరంగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా దేశ ప్రజల ఐక్యత తెలుపుతూ దేశ ప్రజలలో దేశ భక్తి నింపాలనది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ పోతంగల్ కిషన్ రావు, ఎస్టి మోర్చా రాష్ట్ర నాయకులు మోజీరామ్ నాయక్, మండల ఉపాధ్యక్షులు మాణిక్ రావు, సీనియర్ నాయకులు బాల అర్జున్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాంసింగ్ భాస్కర్‌రావు, సంజీవులు, సాయిలు శ్యామ్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్కిటెక్ట్స్ ను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**కథలాపూర్,ఆగస్టు 14, (జనం సాక్షి)** వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలాపూర్ మండల కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన ఆర్ జె అసోసియేట్స్ , ఆర్కిటెక్ట్స్ ను గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోని మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు ఏఎంసీ చైర్మన్ పుంద్ర నారాయణ రెడ్డి తోట్ల అంజయ్య మరియు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)**గురువారం బీబీపేట్ మండలంలోని తుజాల్ పూర్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్  సంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.  ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని మౌలిక వసతులను మరియు రోగులకు అందుతున్నటువంటి సేవలను గురించి ఆరా తీశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో గల వసతులు మరియు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు.రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను మరియు వాగుల ప్రవాహం తో రాకపోకల కు అంతరాయం కలిగే ప్రాంతాల్లో ఏ.ఎన్. సి.ల యొక్క ఇ.డి.డి. ఎక్స్పెక్టెడ్ డెలివరీలను తెలుసుకుని  ప్రసూతికి సిద్ధంగా గల గర్భిణీలను డెలివరీ కోసం ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు ముందుగానే చేయాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం కు వచ్చే రోగుల యొక్క ఔట్ పేషంట్ వివరాలు రోజువారీగా నివేదికలు రిజిస్టర్ లో అబ్స్ట్రాక్ట్ రూపంలో వ్రాసి పెట్టాలని సూచించారు. కావలసినటువంటి ఇతర మౌలిక సదుపాయాల గురించి తగిన  ఏర్పాట్లు చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ను  ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి దోమకొండ డాక్టర్ ప్రభుకిరణ్ మరియు వైద్యాధికారి డాక్టర్ శిరీష  ఇతర వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# వర్షపు నీటిపై అప్రమత్తంగా ఉండాలి

### క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించిన కలెక్టర్, పోలీస్ కమీషనర్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 14 (జనం సాక్షి) :** జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, ఆయా నివాస ప్రాంతాలలో గల మురుగు కాలువల్లో వర్షపు జలాలు నిలువ ఉండకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి స్థాయిలో శుభ్రం చేయించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు జలాలతో చెత్తాచెదారం మురుగు కాలువల్లోకి చేరి, పూడిక వల్ల ముందుకు వెళ్లే అవకాశం లేక నగరంలోని పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయని అన్నారు. గురువారం పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యతో కలిసి కలెక్టర్ నగరంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ముఖ్య కూడళ్లలో ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న డ్రైనేజీల స్థితిగతులను పరిశీలించారు. ఖానాపూర్ సమీపంలోని డ్రైనేజీని, నిజామ్ కాలనీలోని డ్రైనేజీని, తీన్ కమాన్ నుండి ఐ.డీ.ఓ.సి వరకు గల డ్రైనేజీలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కొత్తగా అవసరమైన చోట మురుగు కాల్వల నిర్మాణాల కోసం ప్రతిపాదనలను పంపాలని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో నగరంలోని ఏ ఒక్క ప్రాంతం కూడా జలమయంగా మారకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మురుగుకాలువల్లో పేరుకు పోయిన పూడికతో పాటు చెత్తా, చెదారం తొలగింపజేయాలని, ఎక్కడ కూడా వర్షపు నీరు నిలువ ఉండకుండా ముందుకు ప్రవహించేలా డ్రైన్లను శుభ్రం చేయించాలని కలెక్టర్ సూచించారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున తక్షణమే జేసీబీలు పెట్టి, డీ-సిల్టింగ్ పనులను పూర్తి చేయించాలని అన్నారు.

నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీల పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఇదివరకు వర్షాలు కురిసిన సమయాలలో వరద తాకిడికి గురైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. డ్రైన్లలోకి చేరే వర్షపు జలాలు పూడిక కారణంగా ఎక్కడికక్కడ నిలిచిపోవడం వల్లే పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పూడికతీత పనులను పక్కాగా జరిపించాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ ను కలెక్టర్, పోలీస్ కమీషనర్ సందర్శించి, నిజామాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలలో వర్షాల వల్ల నెలకొని ఉన్న తాజా పరిస్థితులను పరిశీలించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఈఈ మురళీమోహన్ తదితరులు ఉన్నారు.

# లవణం దంపతులు సంఘసంస్కర్తలకు ఆదర్శం

### రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 14 (జనం సాక్షి) :**ప్రముఖ సంఘ సంస్కర్త లవణం %&% శ్రీమతి హేమలత లవణం దంపతులు సంఘ సంస్కర్తలకు ఆదర్శమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం లోని అక్బర్ నగర్ లో గల ప్రకృతి చికిత్సాలయంలో సంఘ సంస్కర్త లవణం మరియు హేమలత లవణం ల విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం అయన మాట్లాడుతూ లవణం దంపతులు సంస్కార్ వెల్ఫేర్ సొసైటీని స్థాపించారని, జోగిని వ్యవస్థ నిర్మూలన కొరకు పోరాటం చేశరని అన్నారు. వారిని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు, మంతెన సత్యనా రాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు, సంస్కార్ ఆశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కామారెడ్డి జిల్లా బాన్సువాడ గ్రామీణ మండలం బుడిమి గ్రామంలో 26.50 లక్షల రూపాయల (ఎస్ డిఏఫ్ %&% సొసైటీ) నిధులతో నిర్మించిన బుడిమి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోదాంను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్, బుడ్మి సొసైటీ అధ్యక్షులు గంగుల గంగారాం, ప్రజా పతినిధులు, నాయకులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)**వేములవాడలోని స్కై స్కూల్ లో గురువారం కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిం చారు. చిన్నారులు కృష్ణావతార,గోపికల వస్త్రాలంకరణ పలువురిని ఆకట్టుకున్నాయి.అందరి హితం కోసం కృష్ణావతారంలో చేసిన గొప్ప పనులను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. దేవత మూర్తులను సైతం కాపాడిన కృష్ణుడి కరుణ అందరిపై ఉండా లన్నారు. పాఠశాల క్రీడా మైదానంలో ఉట్టి కొట్టే కార్యక్ర కమాన్ని నిర్వహించారు. చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని ఆకర్షించాయి. మన ఇతిహాస పురాణాలను విద్యార్థులకు తెలిపేలా సంస్కృతి సాంప్రదాయ కార్యక్ర మాలను నిర్వహిస్తున్నట్లుగా పాఠశాల యజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# భారతదేశంపై సుంకం రద్దు చేయాలి :ఏఐటియుసి, సిపిఐ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం లో గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ. ఏ ఐ టి యు సి. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి మరియు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఈ బాలరాజ్ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా భారతదేశం పై 50. సుంకం రద్దు చేయాలని సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా భారతదేశం పైన 50 శాతం సుంకాన్ని విధించడాన్ని వ్యతిరేకిస్తూ క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్పొరేట్ అనే నినాదంతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారతదేశంను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్న అమెరికా సామ్రాజవాద కార్పోరేట్ బహుళ జాతి కంపెనీలు వ్యవసాయ. కార్పొరేట్ కంపెనీల వెంట వెళ్ళిపోవాలని. భారతదేశ రష్యా నుండి ఆయిలు కొంటున్నారని, ఈ నేపథ్యంతో ఎగుమతి దిగుమతి పై 50 శాతం సుంకం విధించడం ఇదేమి చర్యని వారన్నారు. ఇప్పటికీ నిత్యావసర ధరలు. ఆకాశన్నంటుతున్నాయని వాటిని తగ్గించే ప్రయత్నం చేయని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ యుద్ధాలను ఆపే శక్తి ఉన్నదని చెప్పుతున్న మన ప్రధాని ట్రంపు నుండి భారతదేశంపై 50 శాతం సుంకం రద్దు చేయడంలో ఎందుకు విఫలం అయ్యారని, దేశ రైతుల పండించిన ధాన్యాలకు పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని ఎన్నో సంవత్సరాలుగా పోరాట నిర్వహించిన పట్టించుకోలేని కేంద్ర ప్రభుత్వము వ్యవసారంగాన్ని పట్టించుకోలేదని వారి లాభం కోసం దేశ స్వతంత్రం కోసం అనంతరం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 44 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లుగా తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని, వారన్నారు. ఎనిమిది గంటల పని నుండి 12 గంటల పని కేంద్ర ప్రభుత్వము పెంచడం జరిగిందని, ఇప్పటికైనా. భారతదేశం పై. 50 శాతం సుంకం ను రద్దు చేయాలని లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ . దశరథ్. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాలరాజ్. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయ కులు హైదర్ రాజేందర్ సుకృద్దీన్ బడా హైదర్ రాములు శ్రీనివాస్ జలాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పారమిత విద్యాసంస్థలలో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 14 (జనంసాక్షి) :** స్థానిక నగరం లోని పారమిత విద్యా సం స్థలల్లో శ్రీ కృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘన ంగా జరిపారు. ఈ సందర్భంగా చిట్టిపొట్టి చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో రాగా పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణం నెలకొంది. ఈ అందమైన చిన్నారులు వాసు దేవుని పాటలకు అనుగుణంగా నృత్యాలు చేసి వేడుకలకు సాంప్రదాయ హంగులు అద్దారు. జన్మాష్టమి సందర్భంగా జరిగిన ఉట్టి పోటీల్లో చిన్నారి కృష్ణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉట్టి కొడుతుంటే మిగతా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు మాట్లాడుతూ... ఈ జన్మాష్టమి నుండి మీ ఒత్తిళ్లు, చింతలన్ని తొలగి మీకు ప్రేమ, శాంతి, ఆనందాన్ని ప్రసాదించాలని, గీతను అనుస రించి ఫలితాన్ని ఆశించకుండా ఏకాగ్రతతో ఇష్టపడి పని చేయాలని నేటి యువత దీనిని దైనందిన జీవితంలో అన్వయించుకొని ముందుకు సాగాలని శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు, ప్రసూన, రశ్మిత,రాకేశ్, వి. యు.ఎం.ప్రసాద్, టి.యస్.వి. రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, గోపీకృష్ణ,ఎం. శ్రీకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ రద్దు కోసం మహా ధర్నా




**రాయికల్ ఆగస్టు 14(జనం సాక్షి):**సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పీఆర్టియు టీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో తలపెట్టిన మహా ధర్నా గోడ పోస్టర్ ను రాయికల్ లో గురువారం ఆవిష్కరించారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని నినాదాలు చేశారు.ఉపాధ్యాయ, ఉద్యోగుల శ్రేయస్సు కోసం పాత పెన్షన్ పునరుద్ధరించాలని సంఘ నా యకులు కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం, లక్కడి రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్, మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో

## శెట్‌పల్లి సొసైటీ చైర్మన్ మృతి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 14 (జనం సాక్షి)** :నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండ లంలోని శెట్ పల్లి సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాజేశ్వర్ (55) గురువారం ఉదయం జాతీయ రహదారి దొంకల్ గేట్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. రాజేశ్వర్ రెడ్డిది మోర్తాడ్ మండలం దొంకల్ గ్రామం. అయనను ఢీ కొట్టింది గుర్తు తెలియని వాహనమా, మరేదైన వాహనం ఢీకొందా అనే విషయం తెలియాల్సి ఉంది. రాజేశ్వర్ రెడ్డి మృతిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## బొమ్మన ప్రాథమిక పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




**కథలాపూర్ ఆగస్టు 14 (జనం సాక్షి)**కథలాపూర్ మండలంలోని బొమ్మన ప్రాథమిక పాఠ శాలలో గురువారం రోజున ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహిం చరు. విద్యార్థినీ విద్యా ర్థులు రాధాకృష్ణుల వేషధారణలో అందరి చూపులను ఆకర్షించడం జరిగింది చిన్నారుల నృత్యాలు క్యాంపువాకు చాలా ఆకర్షించాయి అనంతరం చిన్నారులతో ఉట్టి కొట్టిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంబటి రవి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మధుకర్ ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు




**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 14 (జనంసాక్షి)** :శ్రీకృష్ణుని లీలలు చాలా మహిమాన్వితమైనవని ఆనం దాన్ని కలిగిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కరీంనగర్ లోని కొత్తపల్లిలో ని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల, వావిలాలపల్లిలో అల్ఫోర్స్ టైనీ టాట్స్ , అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్, కిసాన్ నగర్ లో అల్ఫోర్స్ హై స్కూల్, భగత్ నగర్ లో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ , మంకమ్మతోటలో గల అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ లో వేడుకగా నిర్వహించి నటువంటి ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో అందంగా అలంకరించినటువంటి శ్రీకృష్ణుని విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ పూలమాలలను సమర్పించి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మనదేశంలోనే కాకుండా ప్రపం చంలో ఈ పండుగను వేడుకగా జరుపుకుంటారని చెప్పారు. శ్రీకృష్ణుని చరిత్ర చాలా విశిష్టమైనదని, ధర్మము గురించి తెలిపినటు వంటి విషయాలు ఆలోచింప చేస్తాయని వారు చెప్పారు. శ్రీకృష్ణా ష్టమిని గోకులాష్టమి జన్మాష్టమని కూడా పిలుస్తారని, శ్రావణ మాసం కృష్ణపక్షంలోని 8వ రోజున వేడుకలను చాలా వైభవంగా నిర్వహిం చుకోవడం జరుగుతుందని చెప్పారు. కృష్ణాష్టమి పరిష్కరించుకుని పలు ఆలయాల్లో శ్రీకృష్ణుని విగ్రహాలకు వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాన్ని చాలా వైభవపేతంగా నిర్వహిస్తారని, స్వామి వారిని ఉయ్యాలలో వేసి ఊపుతానని ఈ ఘట్టం అపూ ర్వమైనదని అనందాన్ని ఇస్తుందని వారు చెప్పారు. చిన్నారులందరు శ్రీకృష్ణ వేషధారణలో సమూహంగా ఏర్పడి ఉట్టి వేడుకలలో పాల్గొ ంటారని ముఖ్యంగా శ్రీ కృష్ణ జన్మస్థలమైన మధుర లో వారం రోజు లపాటు సందడిగా ఈ కార్యక్రమాలను వేడుకగా నిర్వహించడమే కాకుండా పలు భజనలు కీర్తనలను, శ్రీకృష్ణ వైభవాన్ని తెలిపినటువంటి చరిత్రను చదువుతారని వారు పూర్తి చేశారని, స్త్రీలు దాండియా ఆడుతూ పురుషులందరూ వివిధ రకాల వృత్యాలతో స్వామివారిని పూజిస్తారని వారు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా 25 మంది విద్యార్థులు రాధా గోపిక వేషధారణలో విచ్చేశారు, పండుగ వాతావ రణాన్ని అని రెట్టింపు చేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన టువంటి సాంస్కృతిక గొప్పతనం నాటిక చాలా ఆలోచి ంపజేసింది. ప్రాంగణమంతా జై శ్రీ కృష్ణ ....జై శ్రీ కృష్ణ నామంతో మారు మ్రోగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముత్యంపేట్ గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)**దోమకొండ మండలం ముత్యంపేట్ గ్రామానికి ఎస్సీ సర్పంచ్ రిజర్వేషన్ కల్పించాలని కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ కు గురువారం మెమోరాండం ఇవ్వడం జరిగింది ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో దోమకొండ మండలం ముత్యంపేట్ గ్రామానికి రిజర్వేషన్లు ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు ఎస్సీ సర్పంచ్ రిజర్వేషన్ అవకాశం రాలేదని. కావున ఈ 2025 సంవత్సరం జరిగే సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ సర్పంచ్ అవకాశం కల్పించాలని కోరుతూ అదనపు కలెక్టర్ బి. చందర్ కు మరియు ఏవో కు మెమోరాండం ఇవ్వడం జరిగింది..ఇందులో పాల్గొన్నవారు బట్టెంకి బాల్ రాజు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మడి రాజు, ముత్యంపేట్ వాస్తవ్యులు, సాయితేజ, దోమకొండ మండల ఉపాధ్యక్షులు ముత్యంపేట్ వాస్తవ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన పడాల అజయ్ గౌడ్



**సుల్తానాబాద్,ఆగస్టు 14(జనంసాక్షి) :** మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన బొల్లం గోపి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో, గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ నిరుపేద కుటుంబానికి మూడు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయాన్ని పడాల అజయ్ గౌడ్ టీం సభ్యులు తదితరులుఅందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నోముల రాజిరెడ్డి, బి ఆర్ఎస్ సీనియర్ నేత గట్టు శ్రీనివాస్ గౌడ్,తదితరులు ఉన్నారు.

## ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**సుల్తానాబాద్,ఆగస్టు 14 (జనం సాక్షి) :** సుల్తానాబాద్ మండల కేంద్ర ంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో గురువారం ముం దస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘన ంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన గోపికలు, శ్రీకృష్ణుడి వేషధా రణలతో పలువురిని ఆకట్టుకున్నాయి. ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రి య,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**సుల్తానాబాద్,ఆగస్టు 14(జనంసాక్షి) :** శ్రీకృష్ణ జన్మాష్టమి నీ పురస్కరించుకొని గురువారం మండల కేంద్రం లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణుడు గోపికల వేషధారణలతో విద్యార్థులు ఆకర్షించారని. ప్రత్యేక పూజలు అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నిర్వహించారు. పండుగ విశిష్టతను తెలుపుతూ విద్యార్థులచే వేడుకల ను నిర్వహించి.విద్యార్థులకు పురాతన సంస్కృతి సంప్రదాయాలను వివరిస్తున్నామని తెలిపారు.మన పండుగలకు ప్రాధాన్యతను తీసుకురావడంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## షాది ఖానాకు భూమి పూజ

**కమ్మర్పల్లి14ఆగస్ట్(జనంసాక్షి)** మండలంలోని హాసకొత్తూరు గ్రామంలో షాది ఖానాకు ఎస్డిఎఫ్ నిధుల ద్వారా ఐదు లక్షల రూపాయలు మంజూరయ్యాయి.గురువారం రోజున షాది ఖానా నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి తెలిపారు.ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క, బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జి ముత్యాల సునీల్ రెడ్డి మైనార్టీ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగల ప్రవీణ్ జిల్లా మైనార్టీ నాయకులు అబ్దుల్ రఫీ గ్రామ శాఖ అధ్యక్షులు రేవతి గంగాధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపి లింగారెడ్డి, శ్రీనివాస్,మోహన్ నాయక్, శ్రీకాంత్, మహేందర్, శ్రీధర్, రాజేందర్,రవి మైనార్టీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పేదలే నా బలం నా బలగం



**సుల్తానాబాద్,ఆగస్టు 14(జనంసాక్షి) :** పేద ప్రజలే నా బలం నా బలగం అని తాళ్లపల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ స్పష్టం చేశారు.మంగళవారం తాళ్లపల్లి మనోజ్ గౌడ్ తో జనం సాక్షి తన మనోగతాన్ని బయటపెట్టింది. మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన అట్టడుగు నిరుపేద కుటుంబంలో తాళ్లపల్లి మనోజ్ గౌడ్ జన్మించాడు. వృత్తి రీత్యా హైదరాబాదులో ఉన్నా! తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియాయూనివర్సిటీలో తన గళం విద్యార్థి ఉద్యమ నాయకునిగా పనిచేసి, తెలంగాణ ఆవిర్భావ కళ ను సొంతం చేసుకున్నారు.తన సొంత గ్రామం అయినటువంటి కాట్నపల్లి గ్రామానికి వచ్చి తన తండ్రి తాళ్లపల్లి ఆగయ్య గౌడ్ మరణంతో, పూరి గుడిసె నుండి వచ్చిన మనోజ్ గౌడ్ తన తండ్రి స్మారకార్థం తాళ్లపల్లి ఆగయ్య గౌడ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి గత 12 సంవత్సరాలుగా అట్టడుగు వర్గాలైన పేద నిరుపేద ప్రజలకు అండగా ఉంటూ ఆపదలో నేనున్నానంటూ అభయ హస్తం ఇస్తూ తనకు ఉన్నదాంట్లో ఆర్థిక సహాయ సహకారాలు చేస్తూ, సామాజిక సేవకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. తాను అట్టడుగు వర్గాలైన గౌడ సామాజిక వర్గం నుండి పూరి గుడిసెలో నివసించి, ఈ స్థాయికి చేరుకున్నానని మనోజ్ గౌడ్ స్పష్టం చేస్తున్నారు. ఆపద ఎక్కడ ఉంటే తాళ్లపల్లి మనోజ్ గౌడ్ అక్కడ ఉంటాడు అనేది నిరూపిస్తున్నాడు. ఇప్పటికీ ఎంతోమంది నిరుపేద యువతి వివాహాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందజేశానని తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండేందుకు క్రీడల్లో రాణించేందుకు ఆర్థికంగా వనరులను ఏర్పాటు చేసి వారికి అండగా నిలుస్తున్నాడు. అంతేకాకుండా విద్య వైద్యం ఉపాధి అవకా శాలపై ప్రత్యేక దృష్టి సాధించి, యువత జీవనోపాధికి సహాయ సహకారాలు అడిగిన ప్రతి యువతకు ఏదో ఒక రకంగా సహాయం అందజేస్తూ అందరికీ ఆపద్బాంధవునిగా ఉంటున్నాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. వేసవి కాలంలో గ్రామీణ ప్రాంత ప్రజలు త్రాగునీటికి ఇబ్బం దులు ఎదుర్కోకూడదన్న ఉద్దేశంతో గ్రామాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చాడు. ఇకపోతే తన తండ్రి ఆశయ సాధన కోసం సామాజిక సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అడుగు బడుగు బలహీన వర్గాల మద్దతుతో రిజర్వేషన్ అనుకూలిస్తే సుల్తానాబాద్ మండల జిల్లా పరిషత్ సభ్యునిగా పోటీ చేస్తానని ఈ సందర్భంగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్ స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా ఉంటూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ తో తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కు సత్సంబంధాలు ఉన్నాయి. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కు పేరు ఉంది.

# పేదల పక్షాన ప్రజా ప్రభుత్వం ఉంటుంది

### రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు
### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రుద్రంగి ఆగస్టు 14 (జనం సాక్షి)**పేదల పక్షాన ప్రజా ప్రభుత్వం ఉంటుందని,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో రుద్రంగి మండల పరిధిలో 4 లక్షల 37 వేల విలువ గల 13 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్దిదారులకు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయానికి ద్వారా పేద ప్రజలకు చికిత్స అనంతరం ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అలాగే మన ప్రాంతంలో ఎల్ఓసిల ద్వార అనేకమంది ప్రజలకు అనారోగ్య సమస్యలకు చికిత్స అందించడం జరిగిందని తెలిపారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా 200 యూనిట్లు ఉచిత విద్యుత్, సన్నం బియ్యం పంపిణి,500 సిలిండర్,ఆడవారికి ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణము, పదేళ్లు కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూసిన ఇందిరమ్మ నిర్మాణాలను పూర్తి అవుతున్నాయని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం 18 నెలలో సుమారు 1 లక్ష కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు..ఎరువుల కు సంబంధించిన ప్రతి గ్రామంలో వ్యవసాయదారులు వేసిన పంటల ఆధారంగా ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులకు ఏదైనా ఇబ్బంది తెలెత్తితే వారికి సూచనలు సలహాలు ఇవ్వాలి కానీ కావాలని కొందరు ఇబ్బందికరమైన పరిస్థితులు తీసుకు వస్తున్నారని అలా చేయడం సరికాదు అన్నారు. నాగారం చెరువు ప్రాజెక్టు ఎల్లయ్య ఫెడర్ చానల్ కాలువ మరమ్మత్తుకు 15 లక్షల 37 వెలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి తో పాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# టై, బెల్ట్‌లు వితరణ



**ముస్తాబాద్ ఆగసు14(జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో మండల ప్రజా పరిషత్ అంబేద్కర్ నగర్ పాంశాల విద్యార్థులకు, గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ కార్యకర్త కేసుగాని చంద్రమౌళి 50 మంది విద్యార్థులకు టై మరియు బెల్ట్ లు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పోతుగల్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు అన్నమేని రాజు మరియు గ్రామ ఇందిరమ్మ కమిటి మెంబర్లు మెరుగు కిరణ్ కుమార్, మామిండ్ల ఆంజనేయులు, పోతుగల్ కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలు కేసుగాని సంతోష,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాదిగ సంక్షేమ సంఘం సభ్యులు మరియు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు. మెరుగు కిరణ్ కుమార్ మాట్లాడుతూ చంద్రమౌళి గతం లో కుడా ఎగ్జామ్ ప్యాడ్ లు మరియు పెన్నులు కూడ అందించారని తనని అభినందించారు.

### టిఫిసిసి ప్రధాన కార్యదర్శికి సన్మానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో టిఫిసిసి ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్ర శేఖర్ రెడ్డిని కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం గుండారం ఎంపిటిసి, రాష్ట్ర ఎంపిటిసి ల ఫోరమ్ సభ్యులు హాజీ నాయక్ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తానని అందుకు మీ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

# మెడికల్ బోర్డును పునరుద్ధరించాలి




**యైటింక్లయిన్ కాలని ఆగస్టు 14 (జనంసాక్షి) :** సింగరేణిలో మెడికల్ బోర్డును వెంటనే పునరుద్ధరించాలని ఐఎన్టియుసి ఆర్జీ–2 డివిజన్ ఉపాధ్యాక్షుడు బీ. శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సెంట్రల్ కమిటీ ఆదేశాల మేరకు గురువారం జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. కార్మిక వర్గ సమస్యల పరిష్కారంలో యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి వహిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం తీరు మారకపోతే భవిష్యత్తులో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యమే వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే అండర్ గ్రౌండ్లో అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్‌మెన్, ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్ల నాటి సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుడి సంవత్సర జీవితంలో మూడు నెలలు ఇన్కమ్ టాక్స్ చెల్లించడానికే సరిపోతుందని, అందువలన కనీసం అధికారుల లాగా పేర్క్ పై ఇన్కమ్ టాక్స్‌ను మాఫీ చేయాలని కోరారు. సింగరేణిలో రానున్న కొద్ది సంవత్సరాల్లో అనేక భూగర్భగనులు మూతపడే అవకాశం ఉన్నందున తక్షణమే నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జీఎం బండి వెంకటయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఎండి అక్రమ్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణరెడ్డి, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శాలిగామ మల్లేష్, కొక్కిరాల శ్రీనివాస్, సెక్రటరీ ఆకుల రాజయ్య, తోకల సమ్మయ్య ఓసిపి–3ప్రాజెక్ట్ సెక్రటరీ కొంగర రవీందర్, బర్ల రవీందర్, చిలుముల అవినాశ్, ఫిట్ సెక్రటరీలు అటుకుల రవీందర్, వంగ సురేష్, కరక శ్రీనివాస్, జగదీష్, హరిహరన్, శ్రీనివాస్, ఇట్ల శ్రీనివాస్, బంగారీ శ్రీనివాస్, బోద్దుల నరసయ్య, మార్కండేయ, అనంత రాములు, బనాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో భారీ వర్షాల ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిది ఆగస్టు 14 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లాలో భారీ వర్షాల ప్రభావం ఉన్నందున అప్రమత్తంగా ఉండి లో లెవెల్ కాజ్వేలు బ్రిడ్జిల వద్ద నీరు పైనుండి ప్రవహించే సమయంలో ప్రజలు మరియు వాహనాలు ఆయా కాజ్వేలు బ్రిడ్జిలపై నుండి ప్రయాణం చేయకుండా కట్టు దిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండలంలోని జంగమ్మగ్రి గ్రామం సమీపంలో పాల్వంచమగ్రి భిక్నూర్ రహదారిపై ఉన్న లో లెవల్ కాజ్‌వేను భారీ వర్షాల కారణంగా పెరిగిన నీటి మట్టం దృష్ట్యా జిల్లా కలెక్టర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నీటి ప్రవాహాన్ని పరిశీలించి పోలీసులు, ఆర్అండ్‌బీ, సాగునీటి శాఖ అధికారులు, ఎంపీడీవో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ లో లెవల్ కాజ్‌వేపై నీరు ముంచెత్తే పరిస్థితి ఏర్పడితే, వాహన రాకపోకలను తక్షణమే మళ్లించాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. ప్రజల భద్రత కోసం సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తిన తన దృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు. రానున్న మూడు రోజులు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ మోహన్, ఎంపీడీవో, ఎస్సై, ఆర్ అండ్ బి ఇంజనీర్లు తదితరులు ఉన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని విజయవంతం చేయండి



**ఆర్మూర్,ఆగస్టు 14 ( జనంసాక్షి):**జిల్లా గౌడ యువసేన ఆధ్వర్యంలో ఈనెల 17న జరిగే 375 వ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను గౌడ రాజకీయ నాయకులు,గౌడ సంఘాలు, గౌడ యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా గౌడ యువసేన సంఘం అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ లక్కోర రోడ్డుకు గల తిరుమల ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా గౌడ యువసేన జిల్లా, మండల బాధ్యులు ఆహ్వాన పత్రికలందరికీ గ్రామ గ్రామాన అందించినట్లు చెప్పారు .1000 మందికి పైగా గౌడ కుల సంఘాలు, యువత హాజరవుతున్నట్లు తెలిపారు. గౌడ్ అన్నల ఐక్యతకు,సమస్యల పరిష్కారానికి ఈ వేదిక మంచి ప్రయత్నం అవుతుందన్నారు. వివిధ వృత్తుల్లో స్థిరపడ్డ, ప్రభుత్వ గౌడ్ అన్నలు తమ విలువైన సలహాలు, సూచనలు ఇచ్చి వేదిక తలమానికంగా నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం జిల్లా ఉపాధ్యక్షులు అన్న గౌడ్ నవీన్ గౌడ్,అంబటి సునీల్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దేగాం శ్రీకాంత్ గౌడ్,జిల్లా కోశాధికారి బొంగు హరీష్ గౌడ్,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చంద్రశేఖర్ గౌడ్,జిల్లా సంయుక్త కార్యదర్శి అంగోలి నరేందర్ గౌడ్,జిల్లా సలహాదారు యమ్మాజీ చరణ్ గౌడ్, వేల్పూర్ మండల అధ్యక్షులు కొయ్యడ కిరణ్ గౌడ్, వేల్పూర్ కార్యదర్శి బొమ్మకంటి రాకేష్ గౌడ్,ప్రణీత్ గౌడ్, మండల యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## వివేకానందలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




**సుల్తానాబాద్,ఆగస్టు 14(జనంసాక్షి) :** కృష్ణాష్టమి వేడుకలను గురువారం స్థానిక వివేకానంద పాఠశాలలో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఉట్టి వేడుకలలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద పాఠశాల డైరెక్టర్ భూసారపు సుజాత రవీందర్ తోపాటు ఇక్బాల్ ,పాఠశాల బృందం విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణం తలపించిన పాఠశాల



**కమ్మర్పల్లి14ఆగస్టు(జనంసాక్షి)**మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి హై స్కూల్ లో గురువారం రోజున శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ గుండోజీ దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి యొక్క విశిష్టతను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. విద్యార్థులు కృష్ణుని వేషధారణలో విద్యార్థినిలు గోపిక వేషధారణలో ఎంతో ఉల్లాసంతో ఉత్సాహంతో ఉట్టి కొట్టడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. సౌమ్య మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ



**బోధన్, ఆగస్టు 14 ( జనంసాక్షి ) :** సాలూర మండలం మంధర్న గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు 12 లక్షల రూపాయలతో మంజూరైన నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి అంగన్వాడి భవనం మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఈ భవనం మంజూరు చేసిన పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ గంగాశంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, బోధన్ మరియు సాలూర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డి. నాగేశ్వరరావు, మంధర్న రవి, బోధన్ ఏఎంసీ చైర్మన్ చీల శంకర్, అంగన్వాడి సూపర్వైజర్ నందిని, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు శకుంతల, గ్రామ పెద్దలు రాజు పటేల్ గారు, ఆర్ మాధవ గారు, బి. సుభాష్ పటేల్, బి. రమేష్, సుధాకర్, సిహెచ్.నాగనాథ్, గోనెవార్ సాయిలు, సిరిసే దీపక్, సోషల్ మీడియా కన్వీనర్ గోనెవార్ లక్ష్మణ్, అంగన్వాడి టీచర్లు కమల, ప్రజ్ఞ మరియు పెద్ద ఎత్తున మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు

## మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం లభించడం పట్ల హర్షం





**మంథని, (జనంసాక్షి) :** ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఐఏ జాబితాలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కడం పట్ల కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్.ఎస్.అన్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబీర్ శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ ప్రకటించిన జాబితాలో మంత్రి శ్రీధర్ బాబు పేరు ఏడవ స్థానంలో ఉందని భారత్ ను ఐఏ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వారికి ఇందులో చోటు కల్పించారని వారు పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ



**మేడిపల్లి, ఆగస్టు 14 (జనంసాక్షి)** మేడిపల్లి మండలం తొంబరావుపేట మాజీ సర్పంచ్ ఏనుగు రాంరెడ్డి కుటుంబ సభ్యులను, కట్లకుంట గ్రామానికి చెందిన ముప్పల నారాయణ, ఎస్.టి.డి గంగాధర్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీన రసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట రాజేశ్వర్ రెడ్డి, నల్ల గంగారెడ్డి, తిరుపతి రెడ్డి,మకిలి దాసు, షేక్ హైమద్ , భీమయ్య, రాజేశం, లింబాద్రి, నర్సారెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గంగరాజం, శంకర్ రెడ్డి, రాంరెడ్డి, భిక్షపతి, కృష్ణ, తదితరులు ఉన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

### బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు నంద్యాడపు వెంకటేష్



**రుద్రంగి ఆగస్టు 14 (జనం సాక్షి)**నెహ్రూ యువ కేంద్రం,మై భారత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై వ్యాస రచన పోటీలు మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించరు,వారికి ప్రథమ ,ద్వితీయ,తృతీయ బహుమతులను ప్రదానం చేశారు.అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణం కాపాడడం మనందరి బాధ్యత అని,దేశాన్ని కాపాడడం అంటే పర్యావరణాన్ని కాపాడడం కూడా ఒక భాగమే అని,సహజ వనరులను రక్షించాలి,మన చుట్టూ ఉన్న ప్రకృతిని,జీవ రాశులను,గాలి,నీరు,నేలను కాపాడటమే అని,పర్యావరణ కోసం నరేంద్ర మోదీ గారు కేంద్ర ప్రభుత్వం చాలా నిధులు కేటాయిస్తుందని,పెద్ద ఎత్తున మొక్కలను నాటుతున్నారని,వాటిని సంరక్షించాలని, లేని పక్షంలో భవిష్యత్తులో ఆక్సిజన్ సిలిండర్లు తో ఆక్సిజన్ పెట్టుకునే దుస్థితి ఏర్పడుతుందని,స్వచ్ఛమైన గాలి కోసం అడవులకు వెళ్లాల్సి వస్తుందని,మనం బ్రతకాలి అంటే మన చుట్టూ ఉన్న జీవరాశులు కూడా బ్రతకాలి అని,మనం పూర్తి గా ప్లాస్టిక్ ను వాడకూడదని,ఈరోజు నుండి ప్లాస్టిక్ ను బ్యాన్ చేసుకోవాలని సంకల్పం తీసుకోవాలి అని,"పీల్చే గాలి విషం అయితే భవిష్యత్ తరాలు విశదం అవుతాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం మరియు మై భారత్ జిల్లా వాలంటీర్ గంగిపల్లి స్వామి ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మధు వాణి,యువ నాయకులు పెద్ది శ్రావణ్,బొబ్బిలి గణేష్, మోతే నితిన్ ,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు జిల్లా కార్యవర్గ సభ్యుడికి ఘన సన్మానం



**మెట్ పల్లి, ఆగస్టు 14,(జనం సాక్షి)**మెట్ పల్లి మున్నూరుకాపు జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికనైందున రాదె శ్రీనివాస్ ని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మెట్ పల్లి పట్టణ నివాసంలో ఘనంగా సన్మానించి సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబుద్దీన్ పాషా,మెహబూబ్ ఖాన్,నల్ల సునీల్,బైండ్ల శ్రీకాంత్,భుక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి

**రుద్రంగి ఆగస్టు 14 (జనం సాక్షి)**స్థానిక రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గడ్డం అశోక్ గౌడ్ కూతురి వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు,ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ చేలు కల తిరుపతి, మాజీ జడ్పీటీసీ గట్ల .మీనయ్యా,మనోహర్,గడ్డం.శ్రీనివాసరెడ్డి,గంగా నర్సయ్య,గండి నారాయణ,లింగం, శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# యూరియ కొరత కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 14, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలో రైతులకు యూరియా కొరతకు కారణం కేంద్ర ప్రభుత్వమేనని, కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డిలు రాష్ట్రాన్ని పట్టించుకోవడం లేదని మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్‌లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో రైతులకు సరిపడా యూరియా పంపకపోవడం వల్ల ఈ కొరత ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చొరవచూపి రైతులకు సకాలంలో యూరియా అందించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఉండి కూడా లాభం లేదన్నారు. ఆరోపణలు చేయడం, ప్రమాణాలు చేస్తాననడం తప్ప కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఏమి తెలియదన్నారు. కేంద్ర మంత్రి ఏ మాత్రం పనులు చేయడం లేదన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్, మరో మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిలో కేంద్రం నుండి నిధులు తేవడంలో విఫలమయ్యారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రాంతీయ పార్టీలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతుందని ఆరోపించారు. తెలంగాణకు రావలసిన మెట్రో రైలు, విద్యాసంస్థలు, ట్రిబుల్ ఆర్ రోడ్డు మంజూరు చేయలేదన్నారు. వేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రం కడితే రాష్ట్రానికి ఇవ్వవల్సినదానిలో కేంద్రం పావలా కూడా ఇవ్వడం లేదన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రాంరెడ్డి, నాయకులు చెన్ని బాబు, సూడిది రాజేందర్, మెండే శ్రీనివాస్, గంట బుచ్చగౌడ్, అంతర్పుల గోపాల్, రాములు, నవాబ్, ఇలియాస్ ఉన్నారు.

## 53 గృహ సంబంధ గ్యాస్ సిలిండర్ల జప్తు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)**2025 ఆగస్టు 13 న ఉదయం 8:00 గంటలకు జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లి ఖార్జున బాబు ఆదేశాల ప్రకారం జిల్లా కెంద్రంలో గృహ సంబంధ గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడుతున్నారనే సమాచారం మేరకు జిల్లా సహాయ పౌర సరఫరాల అధికారి కామారెడ్డి అధ్వర్యం లో రెండు టీమ్ లు జిల్లా కేంద్రంలో పలు టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు బేకరీ మరియు హోటల్స్లో తనిఖీలు నిర్వహించి అక్రమంగా గృహ సంబంధ గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడుతున్న కారణంగా 53 గృహ సంబంధ గ్యాస్ సిలిండర్ లను జప్తు చేయడం జరిగింది. మరియు నిర్వహకుల పై 6-ఎ కేసులు ఎల్పిజి కంట్రోల్ ఆర్డర్, 2000 క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. గృహ సంబంధ గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడకూడదని కచ్చితంగా వాణిజ్య సిలిండర్లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ తనిఖీలో జిల్లా సహాయ పౌర సరఫరాల అధికారి స్వామి, డిటి (సిఎస్) లు సురేష్, కిష్టయ్య, ఖలీద్, ఖాజా శరీఫ్ మరియు తిరుపతి లు పాల్గొన్నారు.

## ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**వేములవాడ గ్రామీణం, ఆగస్టు 14 (జనంసాక్షి):** వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాల, కేరళ మోడల్ స్కూల్ పాఠశాలల్లో చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించి, నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఆయా పాఠశాలలో న్యూఅర్బన్ కాలనీ ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, కేరళ స్కూల్ కరస్పాండెంట్ సతి మనోజ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గంగమ్మ వాగును సందర్శించిన జిల్లా ఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా రామారెడ్డి పీఎస్ పరిధిలో గల గంగమ్మ వాగును గురువారం జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, సందర్శించారు, వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సూచించారు.వర్షాలతో ఇబ్బందులు ఉన్నవారు డయల్ 100 లేదా కంట్రోల్ రూమ్ 08468-220069 కి కాల్ చేసి సహాయం పొందాలని తెలిపారు. 24/7 పోలీస్ సేవలు అందుబాటులో ఉంటాయని, అన్ని విభాగాలతో సమన్వయంతో అధికారులు విధులు నిర్వహించాలని సూచించారు..

## కల్దుర్కిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



బోధన్, ఆగస్టు 14 ( జనంసాక్షి ) : బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోది పిలుపు మేరకు గురువారం హర్ ఘర్ కి తిరంగా ర్యాలీని భారతీయ జనతా పార్టీ బోధన్ మండల శాఖ మరియు బీజేవైఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కోకన్వీనర్ కందగట్ల రామచందర్, బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, బోధన్ మండల ప్రధాన కార్యదర్శి జంగం వెంకటేష్, మాజీ బోధన మండల అధ్యక్షులు రాజురే మనోహర్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి జిలకర ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీ రాజన్న, మాజీ ఉపసర్పంచ్ న్యాలం శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు గ్రామ పెద్దలు యువకులు బిజెపి కార్యకర్తలు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్‌లు పంపిణి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 (జనం సాక్షి)కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామంలో ఐకేపీ ఏపీఎం రాజిరెడ్డి చేతుల మీదుగా 30 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమంలో భాగంగా 50% సబ్సిడీ లో కుట్టు మిషన్లు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మేనేజర్ వెంకటలక్ష్మి, మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య సంస్థ ద్వారా ఈ కుట్టు మిషన్ శిక్షణ లో భాగంగా మహిళల నైపుణ్యత పెంపొందే విధానంలో మహిళలు ముందంజలో ఉండాలని మహిళా సాధికారత సాధించాలన్నారు.. గ్రామ స్వరాజ్య సమస్య ద్వారా బ్యూటిషన్ మరియు ఫ్యాషన్ డిజైనర్ శిక్షణ ఇవ్వటం జరుగుతుందని, సంస్థ ద్వారా ఉద్యోగాలు అందజేస్తామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని లింకేజీ గ్రూప్స్ ఉంటాయని తెలిపారు. గ్రామ స్వరాజ్య సంస్థ ద్వారా మాట్లాడుతూ ఇంకా 30 లో రోజులు కుట్టు మిషన్ శిక్షణ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు లక్ష్మి, గ్రామ సెక్రటరీ శ్రీజ, రాజంపేట మండల ట్రైనర్ పద్మ,ఐకేపీ వివోఏలు,జిల్లా , కుట్టు శిక్షణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాధుల సమస్యల పరిష్కారం కోసమే బార్ కౌన్సిల్




మెట్ పల్లి, ఆగస్టు 14,(జనం సాక్షి)రాష్ట్రంలోని న్యాయవాదులందరి సంక్షేమం కోసమే తెలంగాణ బార్ కౌన్సిల్ ఉందని కౌన్సిల్ సభ్యులు దుప్ప జనార్దన్ అన్నారు.గురువారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ కి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ, న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్ పనిచేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ప్రతి న్యాయవాది ఐదు సంవత్సరాలకు ఒకసారి బార్ కౌన్సిల్ ద్వారా సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ పొందాలని సూచించారు. ఇటీవల మారిన నూతన చట్టాలకి సంబంధించిన క్రిమినల్ లా బుక్ ని జూనియర్ న్యాయవాదులకు ఆయన అందించారు. అనంతరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయన్ని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజెల్లి రాందాస్, క్రీడా కార్యదర్శి బిగుర్ల శంకర్, సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, బద్దం గంగాధర్, ఏలేటి రామ్ రెడ్డి, కోటగిరి వెంకటస్వామి, దయ్యా రాజారాం, పోలకొండ దయాకర్ వర్మ, ఎలుముల రాంబాబు, పసునూరి సుదర్శన్, సురభి అశోక్, కట్కామ్ వేణు గోపాల్, నల్ల రాజేందర్, అలాల శంకర్, సత్యనారాయణ, చైతన్య, రమణ, సాగర్ తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో ముందుస్తు కృష్ణాష్టమి వేడుకలు

ముత్తారం ఆగస్టు14(జనంసాక్షి)ముత్తారం మండలం మచ్చుపేట ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు గోపిక కృష్ణుడి వేశ్వదరణ నృత్యాలతో విద్యార్థులను ఆకట్టుకుంది. విద్యార్థులు అందరూ సంబరంగా సంతోషంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతు విద్యార్థులు కృష్ణుడి వేషధారణలో బాలికలు గోపికల వేష దారణలు ఎంతగానో ఆకట్టుకున్నాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు





## విద్యార్థులకు దుస్తులు, షూ పంపిణీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

ఎడపల్లి, ఆగస్టు 14 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండలం అంబం గ్రామంలోని అప్పర్ ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ చేతుల మీదుగా దుస్తులు, షూస్, టై బెల్టు అందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పిస్తుందని విద్యార్థుల విద్యా బోధన విషయంలో ఎలాంటి రాజీ పడకుండా మెరుగైన సౌకర్యాలను అందిస్తుందన్నారు. ఉపాధ్యాయులు మరింత చిత్తశుద్ధితో విద్యా బోధన చేసి మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ స్పష్టం చేశారు.కాగా విద్యార్థులకు ప్రవాస భారతీయులు సుమారు 95,000 విలువగల వస్తువులను పాఠశాల విద్యార్థులకు డొనేట్ చేశారు. వారిలో కే రాహుల్, జి అజయ్, ధర్మవీర్, నిఖిల్, రేఖ ఉన్నారు. లైన్స్ క్లబ్ హైదరాబాద్ వారు విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు బొడ్డు భరద్వాజ విద్యార్థులకు ఐడి కార్డులు డొనేట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తో పాటు ఎడపల్లి మండల విద్యాశాఖ అధికారి గాలప్ప, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సురేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావ్, చైర్మన్ స్వరూప, ఉపాధ్యాయులు స్వామి, గౌస్, ఉపాధ్యాయినిలు వైశాలి, సరోజ, జానబాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెప్మా ఆర్పీల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి




రాయికల్ ఆగస్టు14 (జనం సాక్షి):రాయికల్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న మెప్మా ఆర్పీలు గురువారం మున్సిపల్ కమిషనర్ మనోహర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెప్మా ఆర్పీలు మాట్లాడుతూ,ఆరు నెలల జీతాలు, బకాయిలు చెల్లించి, పిఆర్సి అమలు చేయాలని,జీవో నం.164 ప్రకారం గౌరవ వేతనాలు ఇవ్వాలని,గత పిఆర్సి ప్రకారం 30 శాతం వేతన పెంపు,బీమా రక్షణ, ఉద్యోగ భద్రత కల్పించాలని,పెండింగ్‌లో ఉన్న ఈసీతిఙ బకాయిలు తక్షణం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మెప్మా అధ్యక్షురాలు గాజంగి అనిత, కార్యదర్శి వేగ్యారపు రమ్య, కోశాధికారి తీగుళ్ల జయసుధ, సహాయ కార్యదర్శి అనూష, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత



సదాశివ నగర్ ఆగస్టు 14 (జనం సాక్షి) కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం పద్మాజివాడి గ్రామానికి చెందిన జాజు గంగాధర్ రావు అనారోగ్యానికి గురి కావడంతో ఇట్టి విషయం మాజీ జడ్పిటిసి పడిగల రాజేశ్వరరావు ఎమ్మెల్సీ కవిత దృష్టికి తీసుకెళ్లారు. తద్వారా సి ఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ సుజాత బాపిరెడ్డి,లింగం,ముదేగామబి ఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గంగాధర్, బి ఆర్ఎస్ జిల్లా బిసి నాయకులు సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లను ప్రారంభించిన నాయకులు



బోధన్, ఆగస్టు 14 ( జనం సాక్షి ) : బోధన్ ఎమ్మెల్యే సుద ర్శన్ రెడ్డి సాలూర మండలం హున్స ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి మం జూరు చేసిన ఎనిమిది లక్షల నిధులతో చేపట్టిన నూతన మరుగుదొడ్లను గురువారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. అలాగే ఆగస్టు 15ను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్ పల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన శ్రావణి, శాలిని, గగనశ్రీ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, హున్స సహకార సంఘం మందర్న రవి, మండల నాయకులు నాగేశ్వరరావు, నరేందర్ రెడ్డి, వసంత్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, గ్రామ పెద్దలు యువకులు, లైన్స్ క్లబ్ సభ్యులు చక్రవర్తి, శ్రీనివాసరాజు, సత్యనారాయణ, ఆదినారాయణ రెడ్డి, ఇల్తెపు శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంవత్సరము 10వ తరగతిలో %×××% లో సీటు పొందిన విద్యార్థులకు 5000 రూపాయల నగదుతో పాటు వారిని ఘనంగా సన్మానిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమ, గోవర్ధన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత మొదటిసారి గ్రామానికి విచ్చేసిన సందర్భంగా శంకర్ సార్ ను గ్రామస్తులు సన్మానించడం జరిగింది.

## కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ను సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్



మంథని, (జనంసాక్షి) : కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ పటేల్ రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ నివాసానికి వచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ అతిథిని శాలువాతో ఘనంగా సత్కరించి, ఆయన సేవలను అభినందించారు. అనంతరం ఇద్దరూ పార్టీ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంపై స్నేహపూర్వకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్, నాగేపెల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, నాగేపెల్లి మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, రామయ్యపల్లె మాజీ సర్పంచ్ దేవునూరి రజిత శ్రీనివాస్, పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోటేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మట్ట రాజకుమార్, రామయ్య పల్లె మాజీ ఉప సర్పంచ్ నరేష్ యాదవ్ పన్నూర్ కాంగ్రెస్ పార్టీ యువ అధ్యక్షులు ఏరావేనా అజయ్ యాదవ్, రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ యువ అధ్యక్షులు కాల్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాగన్ పల్లి మహాలక్ష్మి మందిరంలో విగ్రహ ప్రతిష్టాపన

బోధన్, ఆగస్టు 14 ( జనంసాక్షి ) : బోధన్ మండలం నాగన్ పల్లి గ్రామంలోని మహాలక్ష్మి మందిరంలో విగ్రహ ప్రతిస్థాపన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పెదసంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాన్ని నిర్వహించారు అన్నదానం కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి ఆలయ అభివృద్ధి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బేగరి సాయిరెడ్డి, ఉపాధ్యక్షులుగా డొక్క గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా మంత్రి రవి, కమిటీ సభ్యులు కొండపల్లి శంకర్, మంత్రి సాయిలు, మంత్రి నరేష్ బేగరి కార్తీక్, బేగరి మధు, కొండపల్లి నరేష్ గంధం చిన్న గంగాధర్, మచ్కూరి విఠల్ తదితరులు ఉన్నారు. కాగా అమ్మవారి విగ్రహాన్ని దాత ఇంద్రసేనా రెడ్డి అందించగా ఆలయ అభివృద్ధికి దాతలు హనుమంతు , బోల్లేపల్లి శ్రీకాంత్ ప్రత్యేక సహకారాన్ని అందించారు.



# ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి



వేములవాడ, ఆగస్టు 14 (జనంసాక్షి):ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన 40 మంది లబ్ధిదారులకు 12 లక్షల 93 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్‌ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 22 కోట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందుతులకు 5 సంవత్సరాల జైలు శిక్ష.




వేములవాడ (జనం సాక్షి) :హత్యా యత్నం కేసులో ఆరుగురు నిందుతులకు 5 సంవత్సరాల జైలు శిక్ష రూ.500/- జరిమానా విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయ మూర్తి అజేయ్ కుమార్ జాధవ్ గురువారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ అర్బన్ మండలం చంద్రగిరి గ్రామానికి చెందిన ముత్త ఎల్లయ్య అతనికి కొడుకు శరత్ 2020 రోజున తన పోలము దున్నుతుండగా తన భూమి పక్కన గల అదే గ్రామానికి చెందిన దేశావేని లింగయ్య, దేశవేని కనకరాజు, దేశవేని శ్రీనివాస్, దేశవేని కనకవ్వ, దేశవేని సరోజన, చోక్కల్ల తిరుమల్లు భూమి విషయంలోని పాత గొడవలు మనసులో పెట్టుకుని దేశవేని లింగయ్య,కనకరాజు, శ్రీనివాస్,కనకవ్వ,సరోజన,తిరుమల్లు అనే వ్యక్తులు ఎల్లయ్య కొడుకు శరత్ పై దాడి చేయగా శరత్ తీవ్ర రక్త గాయం కాగా చికిత్స నిమిత్తం సిరిసిల్ల హాస్పిటల్ కి తరలించి, వేములవాడ పోలీస్ స్టేషన్లో ఎల్లయ్య పిర్యాదు చేయగా అప్పటి సీఐ వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్టు చేసి కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సి ఎం ఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేశ్ లు కోర్టు లో సాక్ష్యులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజి రెడ్డి వాధించగా కేసు పూర్వపాలను పరిశీలించిన అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ ఆరుగురు నిందుతులకు 05 సంవత్సరాల జైలు శిక్ష,500 రూపాయల జరిమాన విధించినట్లు వేములవాడ టౌన్ సి.ఐ వీర ప్రసాద్ తెలిపారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## జీఎం కార్యాలయం ముందు ఐఎన్‌టీయూసీ ధర్నా




గోదావరిఖని, జనంసాక్షి:సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాల జీఎం కార్యాలయాల ముందు గురువారం ధర్నా నిర్వహించారు. అందులో భాగంగా సింగరేణి ఆర్‌జీ-1 జీఎం ఆఫీస్ ముందు ధర్నా చేశారు.ఈ సందర్భంగా కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు పి.ధర్మపురి మాట్లాడుతూ సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న స్వంత ఇంటి కల నెరవేర్చాలని, పెర్క్స్‌పై ఇన్‌కం టాక్స్ సింగరేణి సంస్థ చెల్లించాలని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలలో 35 శాతం వెంటనే చెల్లించాలని, సింగరేణిలో గత తొమ్మిది నెలలుగా రెఫరల్ పేరిట కాలయాపన చేసి జులై 31న 55 మందికి నిర్వహించిన మెడికల్ బోర్డులో కేవలం 5 గురు కార్మికులను అన్‌ఫిట్ చేసి మిగతా వారందిరిని ఫిట్ జాబ్‌గా చేయడంతో ఒక్కొక్కరు దాదాపు 10 లక్షల రూపాయలు జీతం నష్టపోయారన్నారు.వెంటనే మళ్లీ మెడికల్ బోర్డు నిర్వహించి అందరిని అన్‌ఫిట్ చేయాలని డిమాండ్ చేసారు.అదేవిధంగా మారుపేర్ల పేరిట కాలయాపన చేస్తున్న 600 మంది కార్మికుల కొడుకులకు త్వరతగతిన ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు.17 డిమాండ్ల తో కూడుకున్న వాటిని మెమోరాండం ద్వారా పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డికి ఇచ్చారు.ఆర్‌జీ-1 సదానందం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఉపాధ్యక్షులు వడ్డేపల్లి దాస్, రీజియన్ జనరల్ సెక్రటరీ ట్రైసన్ శ్రీను, బ్రాంచ్ కార్యదర్శులు గుండేటి శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, గద్దం వెంకన్న, కేంద్ర కమిటీ నాయకులు తాటి రాజయ్య, మంద రమేష్, పుట్ట రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కూచినపల్లి శంకర్,పిట్ సెక్రటరీలు గాదె సంపత్, సిరిపురం నర్సయ్య,సదానందం నారాయణ,కంకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఖని'లో ప్రారంభమైన ప్రకృతి వైద్య చికిత్స శిబిరం

గోదావరిఖని, జనంసాక్షి:స్థానిక స్వతంత్ర చౌక్‌లోని సిగ్మా ఆసుపత్రిలో గురువారం నుంచి ఈ నెల 19వ తేదీ వరకు రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాజస్థాన్‌కు చెందిన డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా ఆరోగ్య జీవన సంస్థాన్ సంస్థ ద్వారా రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన వారికి వైద్య బృందం డాక్టర్ డీకే వైష్ణవ్, టిపెచ్ ఆకాష్ శర్మ, పిహెచ్ విష్ణు లాండ్యే ఉచిత ప్రకృతి వైద్య చికిత్స చేస్తున్నారు. ప్రకృతి వైద్య శిబిరాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గోదావరిఖని అధ్యక్షులు క్యాస శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం లయన్స్ క్లబ్ ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారని..దీర్ఘకాలిక వ్యాధులు మోకాళ్ళ నొప్పి, నడుం నొప్పి, తల, మెడ, కీళ్ల నొప్పి, అధిక బరువు, థైరాయిడ్, వెరికోస్, మధుమేహం, పక్షవాతం తదితర 100కు పైగా సమస్యలను ఈ వైద్యం ద్వారా నయం చేసుకోవచ్చన్నారు.నిత్యజీవన విధానంలో ఆరోగ్య సూత్రాలు, వైద్యుల సూచనలు పాటించాలని, ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లకొండ ఎల్లప్ప, ట్రెజరర్ రాజేంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌సీపీ మల్లికార్జున్, ఆర్‌సీ కజాంపురం రాజేందర్, సీనియర్ సభ్యులు బంక రామస్వామి, పి.శరత్‌బాబు, బేబీ రంగమ్మ, పలువురు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో



నాగిరెడ్డిపేట,ఆగస్టు 14 జనం సాక్షి. ..మండలంలోని మాటూర్ ,మాసం పల్లి గ్రామాలలో నిర్మి స్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గురువారం స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ చారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను నాణ్యతతో చేపట్టి త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం విద్య అందించాలని సూచించారు.భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామంలోని లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధించిన కార్యదర్శులకు తెలిపారు.మాసానిపల్లి జిపి రికార్డులను కూడా పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కారోబార్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




ఎడపల్లి, ఆగస్టు 14 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండల కేంద్రంలో గురువారం బీజేవైఎం ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా - ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమును ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా ఎడపల్లి మండల బీజేవైఎం అధ్యక్షులు మోస్రా సాయి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ ఎడపల్లి మండల కేంద్రంలోని శివాజీ చౌక్ నుండి మంగల్ పహాడ్ రోడ్ వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హర్ ఘర్ తిరంగా జిల్లా కో కన్వీనర్ కందగట్ల రాంచందర్ మాట్లాడుతూ, ఈ దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారత దేశం సుభిక్ష పరిపాలన కొనసాగుతుందన్నారు. ఆగస్టు15వ తేదీన ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కందగట్ల రామచందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బట్టు రాజు, మండల కార్యదర్శి రాకేష్, శక్తి కేంద్ర ఇంచార్జ్ సాయి చంద్ర, బూత్ అధ్యక్షులు సుధాకర్, కంజరి ప్రదీప్, అరుణ్, వేణు, శివచైతన్య, ద్యాకం సాయిలు, ప్యాట గంగాధర్, నిషాంత్ యాదవ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమం..అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి

## రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, జనంసాక్షి:రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ పాలకుర్తి మండలంలోని పుట్నూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు.ముందుగా గ్రామంలో రోడ్ల శంకుస్థాపన చేశారు.గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు నూతన ప్రాజెక్టులను ప్రారంభించారు.అలాగే, అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ పథకం కింద చెక్కులు (మొత్తం రూ. 1,00,016) అందజేశారు.అదనంగా రేషన్‌కార్డులు (మొత్తం 29) పంపిణీ చేసి పేదకుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారు.రోడ్ల అభివృద్ధి పనులకు వివిధ నిధుల ద్వారా కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి.డీఎంఎఫ్‌టీ నిధుల కింద రూ.57లక్షలు, సీఆర్‌ఆర్ నిధుల కింద రూ.5కోట్ల 60 లక్షలు, సీఆర్‌ఆర్ ఎస్‌సీ సబ్‌ప్లాన్ కింద రూ.1 కోటి 27 లక్షలు 40 వేలు మంజూరయ్యాయి.ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.50 వేలు, ఎంఆర్‌ఆర్ నిధులు రూ.2 కోట్లు 80 లక్షలు,అవైలబుల్ గ్రాంట్స్ రూ.10లక్షల నిధులు మంజూరయ్యాయి.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, స్థానిక నాయకులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



# 24 గంటలు కరెంటు సరఫరాలో సింగరేణి కార్మికులు శ్రమిస్తున్నారు



**గోదావరిఖని, జనంసాక్షి:**బొగ్గు పరిశ్రమ,సింగరేణి పరిశ్రమ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ కోసం ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని బిఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి అన్నారు.సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా కొత్తకాపు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 24 గంటలు కరెంటు సరఫరా చేయడంలో సింగరేణి కార్మికులు శ్రమిస్తున్నారని, సింగరేణి కార్మికుల కృషి ఉందని బొగ్గు పరిశ్రమలను చిన్నచూపు చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు పరిశ్రమలను రక్షించుకొనుటకు దేశవ్యాప్త దీర్ఘకాలికమైన ఆందోళన కార్యక్రమాలు జులై 23 నుండి సెప్టెంబర్ 17వరకు నిర్వహిస్తామని సింగరేణి కార్మికులు ఆందోళన కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశ బొగ్గు పరిశ్రమలలో సభ్యత్వ వెరిఫికేషన్ ద్వారా యూనియన్లకు ప్రాధాన్యత కల్పిస్తున్న కోల్ ఇండియా యాజమాన్యం అదే పద్ధతిని సింగరేణిలో కొనసాగించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి శాశ్వత కార్మికుల ద్వారా జాతీయ సంపదను తీయుటకు చర్యలు తీసుకోవాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికుల ద్వారా 70శాతం ఉత్పత్తి జరుగుతుందని, పర్మనెంట్ కార్మికుల ద్వారా ఎక్కువ శాతంలో ఉత్పత్తి జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్‌లపై ఆదాయ పన్ను రియంబర్స్‌మెంటు సింగరేణి యాజమాన్యం చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణి సంస్థకు రావలసిన విద్యుత్ బొగ్గు బకాయిలు రూ.39,669 కోట్లు సింగరేణి సంస్థకు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కార్యక్రమాలకు ఆకర్షితులైన రామగుండం ఏరియా కార్మికులకు కండువాళ్ళతో కొత్తకాపు లక్ష్మారెడ్డి ఆహ్వానం పలికారు.భూక్య భాస్కర్ నాయక్, జనరల్ అసిస్టెంట్, భూక్య రవి నాయక్, జనరల్ అసిస్టెంట్,భూక్య దినేష్ నాయక్, జనరల్ అసిస్టెంట్, భూక్య సురేష్ నాయక్, జనరల్ అసిస్టెంట్,కార్యక్రమంలో పాల్గొన్న యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి, పులి రాజారెడ్డి, బీఎంఎస్ నాయకులు,మండ రమాకాంత్ పెన్షనర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు, సాయవేణి సతీష్ ఏరియా కార్యదర్శి, పొన్నమనేని వేణుగోపాలరావు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి, మాదాసి రవీందర్ కేంద్ర కార్యదర్శి ఆకుల హరిణ్ సెంట్రల్ ట్రెజరర్,పిట్ కార్యదర్శులు పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, తుమ్మ గట్టయ్య, పోతరాజు భాస్కర్, మేడ రామ్మూర్తి, సంగాని సాంబయ్య, ఎల్లావుల కోటయ్య, బోడకుంట రాజేశం, తిరుపతి,నీలం శ్రీనివాస్, పోరండ్ల వెంకటేశం సల్వాజ్ మనోహర్ దొంతుల కుమారస్వామి, పోతరవేణి విజయ్ కుమార్, ఆకుల కోటేశ్వరరావు, ఆరేపల్లి వెంకట్రాజం, కుమ్మరి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల తర్వాత సొంతింటి కల నెరవేరినవేళ



**వీణవంక ఆగస్టు 14 (జనం సాక్షి)** వీణవంక పది సంవత్సరాల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు నిజమైన లబ్ధి చేకూరుతుందని దానికి నిదర్శనం ఇందిరమ్మ ఇళ్లు అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు అన్నారు.గురువారం రోజు హుజూరాబాద్ నియోజకవర్గంలోనే మొట్ట మొదటి వీణవంక మండలంలోని శ్రీరాములపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుడు దేవునూరి రాజేందర్ గృహప్రవేశ కార్యక్రమానికి హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నూతన గృహానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సొంతిల్లు నిర్మించుకోవడానికి కృషి చేసిందని,దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులు,నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు కు లబ్ధిదారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోనే మొట్ట మొదటి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం సంతోషంగా ఉందని,మంజూరు అయిన ఇళ్లు దాదాపు పూర్తి కావస్తున్నాయని,పదేళ్లలో ఒక్కటంటే ఒక్క ఇల్లు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వ లేదని,ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ముగ్గు పోసి నేడు గృహ ప్రవేశ కార్యక్రమం జరుగుతుందని ఇది పనిచేసే ప్రజాప్రభుత్వమని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ళతో పాటు రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వాటి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని నియోజకవర్గానికి ఇచ్చిన 3500 ఇళ్లతో పాటు,అదనంగా మరో వెయ్యి ఇళ్లు కూడా గుంట భూమి లేని నిరుపేదలకు మంజూరు చేస్తామని అన్నారు.రేషన్ కార్డులు,సన్న బియ్యం,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,రైతు భరోసా,బోనస్,రుణమాఫీ చేసి చూపించామని అన్నారు.అనంతరం లబ్ధిదారులకు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎండి సాహెబ్ హుస్సేన్,కర్ర భగవాన్ రెడ్డి,గంగాడి తిరుపతిరెడ్డి,పంజాల సతీష్,నల్ల కొండల్ రెడ్డి,కర్ర తిరుపతిరెడ్డి,శ్రీపతి రెడ్డి,మాదాసి సునీల్,ఎండి రషీద్,ఉపేందర్ రెడ్డి, తోకల సంపత్ రెడ్డి,సారంగపాణి,మేక వీరయ్య,సిద్ధంపల్లి మహిపాల్ రెడ్డి,అడిగొప్పల సంపత్,సమ్మిరెడ్డి, కురుమిళ్ళ తిరుపతి,ఓరం శ్రీనివాస్,మోటం శ్రీనివాస్,చదువు జైపాల్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ‘ఖని’లో కొన్ని మెడికల్ ల్యాబ్‌లకు జరిమానాలు

**గోదావరిఖని, జనంసాక్షి:**జిల్లా కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ ప్రత్యేకాధికారి కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం అధికారులు గురువారం తనిఖీలు చేసి హానికర చెత్త బహిరంగ ప్రదేశాలలో వేసిన వైద్య సంస్థలకు జరిమానా విధించారు.ప్రమాదకరమైన బయో మెడికల్ వేస్ట్‌ను బయట పడవేసిన లక్ష్మీనగర్‌లోని శ్రీఅదితి హాస్పిటల్‌కు ఒక లక్ష రూపాయలు, సత్యం హాస్పిటల్‌కు యాభయ్ వేల రూపాయలు,వెంకటసాయి క్లినికల్ లాబ్‌కు పది వేల రూపాయలు జరిమానా విధించారు.కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం గంగా నగర్‌లో తడి చెత్త పొడి చెత్త వేరు చేసి బయట పడ వేయకుండా మున్సిపల్ వాహనానికి అందించాలని, నిషేధిత ప్లాస్టిక్ సంచులు, డిస్పోజబుల్ గ్లాసులు వాడవద్దని ప్రచార కార్యక్రమం నిర్వహించారు.నిషేధిత ప్లాస్టిక్ ఉపయోగిస్తున్నా, చెత్త బహిరంగ ప్రదేశాలలో వేసినా జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, సానిటరీ జవాన్లు సంపత్, అశోక్, సోమేశ్వర్, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయి అభివృద్ధి చేసి చూపిస్తా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి:**పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామంలో డీఎంఎఫ్‌టి..సిఆర్ఆర్ నిధులతో ఎస్సీ కాలనీలో రోడ్స్, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సిఆర్ఆర్ నిధులు మూడు కోట్ల 35 లక్షల 8 వందల పది మూడుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాగూర్ శంకుస్థాపన చేశారు.కొత్తపల్లి గ్రామంలో 18మందికి తెల్ల రేషన్‌కార్డులు పంపిణీ చేశారు.గత 25 సంవత్సరాల నుంచి లేని అభివృద్ధి ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క, ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు నాయకత్వంలో రామగుండం నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తామని ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అందేవిధంగా చేస్తున్నామని ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాగూర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# సింగరేణి ఆర్‌జీ-వన్ ఉత్తమ ఉద్యోగులు



**గోదావరిఖని, జనంసాక్షి:**79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలలో భాగంగా సింగరేణి సంస్థ రామగుండం ఏరియా-1 నుండి ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేశారు.వీరిని సన్మానిం చనున్నారు.దీనిలో భాగంగా సింగరేణి ఆర్‌జీ.వన్ నుంచి ఒక ఉత్తమ ఉద్యోగిని కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రధాన వేడుకలలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్.బలరాం చేతులమీదుగా బహుమతులు సన్మానం చేయనున్నారు.ఇదేవిధంగా ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో నిర్వహించే 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో రామగుండం జనరల్ మేనేజర్ డి.లలిత్ చేతులమీదుగా అత్యుత్తమమైన పని చేసిన ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసి సన్మానించి, బహుమతులను అందజేయ నున్నారు.సింగరేణి ఆర్‌జీ-1 ఉత్తమ ఉద్యోగులుగా జీడీకే.1 అండ్ 3వ గనికి చెందిన టెండాల్ సుందిళ్ల ఎల్లయ్య, సపోర్ట్‌మ్యాన్ పల్లె శ్రీకాంత్‌యాదవ్, జీడీకే.2,2ఏ గనిలో లైన్‌మ్యాన్ అన్నెపు సుధాకర్, సపోర్ట్‌మ్యాన్ పంజాల రవి, జీడీకే.ఓసీపీ-5లో ఈపీ ఆపరేటర్ నామని శ్రీనివాస్,జనరల్ అసిస్టెంట్ ఎండి షబ్బీర్‌అహ్మద్, జీడీకే.11వ గనికి చెందిన ఎలక్ట్రీషియన్ మొదుంపల్లి రామస్వామి, సీడీఎల్-యల్‌హెచ్‌డీ ఆపరేటర్ జక్కుల శ్రీనివాస్, జీడీకే.సీఎస్పీకి చెందిన జనరల్ అసిస్టెంట్ బుదిమ సమ్మయ్య ఉన్నారని సింగరేణి యాజమాన్యం తెలిపింది.అంతేకాకుండా అత్యుత్తమమైన ప్రతిభ కనబరచిన జీడీకే.ఓసీపీ-5కు చెందిన ఈపీ ఆపరేటర్ రౌతు లక్ష్మినారాయణను కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రధాన వేడుకలలో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్.బలరాం చేతులమీదుగా బహుమతులు..సన్మానం చేయనున్నారు.

# నల్లబ్యాడ్జీలు ధరించి 2వ రోజు అధికారుల నిరసన

**గోదావరిఖని, జనంసాక్షి:**సింగరేణి ఆర్‌జీ-1 జీఎం కార్యాలయంలో అధికారుల సమస్యలు పరిష్కారం చేయాలని నల్ల బ్యాడ్జిలు ధరించి అన్ని డిపార్ట్మెంట్ అధికారులు నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా సమస్యలు బీఈసీ ఆదేశాల మేరకు రెండవ రోజు నుంచి బీఈసీ తీసుకునే తదుపరి కార్యాచరణను పీఆర్‌పీ సాధించే వరకు ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాలని తెలిపారు.గురువారం నల్లబ్యాడ్జిలు పెట్టడం, రిలే నిరాహారదీక్ష, వర్క్ టూ రూల్ లాంటి వివిధ ప్రతిపాదనలు చేశారు.అదేవిధంగా ప్రతిరోజు ఒక్కో ఏరియాలో నిరసన తెలిపాలని తీర్మానం చేసారు.ఈ కార్యక్రమంలో ఆర్‌జీ-1 జీఎం లలిత్‌కుమార్, సీఎంఓఏఐ బీఈసీ పొనుగోటి శ్రీనివాస్, సీఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్, మల్లేశం, ఏరియా ప్రెసిడెంట్, పెరుమాల శ్రీనివాస్, డాక్టర్ విష్ణు, కోలా మల్లేష్, దామోదర్, క్రాంతికుమార్, జీఎం (క్వాలిటి) డి.బైద్య, అన్ని గనులు, డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.



# వీణవంకలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**వీణవంక ఆగస్టు 14 (జనం సాక్షి)**
వీణవంక బిజెపి పార్టీ కేంద్ర రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు వీణవంక మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలోహర్ ఘర్ తిరంగా ర్యాలీ గురువారం నిర్వహించారు.ఆజాదిక అమృత్ మహొత్సవ్ లో భాగంగా వీణవంక స్థానిక పోలీస్ స్టేషన్ నుండి పురవీధుల గుండా సాగిన ఈ హార్ ఘర్ స్థిరంగా ర్యాలీలో భారీ ఎత్తున వివిధ పాఠశాలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు,కళాశాలకు చెందిన ఉపాధ్యాయులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మండల అధ్యక్షుడు నరేష్ గౌడ్,నరసింహారాజు మాట్లాడుతూ ప్రతి ఇంటి పైన మువ్వెనల త్రివర్ణ జెండా పతాకం ఎగరాలి ప్రతి మనిషి గుండెల్లో దేశభక్తి పొంగి పొర్లాలి అంటూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ దేశాన్ని ప్రపంచ స్థాయిలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా మార్చడానికి ప్రతి ఒక్కరూ స్వదేశీ వస్తువుల్ని వాడాలి అంటూ పిలుపునివ్వడం జరిగింది దానికి మనందరం కట్టుబడి ప్రయత్నం చేయాలని దేశ ప్రయోజనాల కోసం పార్టీలు పక్కనపెట్టి అందరం



ఏకధాటిపైకి వచ్చి ఒకే మాటగా ముందుకు సాగాలని పిలుపునిస్తూ ఆపరేషన్ సింధుతో మన దేశ సత్త ప్రపంచాన్ని నివరపరిచిందని దేశ ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించే భారత సైన్యాన్ని ప్రతి భారతీయుడు వెన్నుదున్నుగా ఉండాలని ఈనాటి బాలలే రేపటి పౌరులు ఆ పౌరులే రేపటి దేశ బలమైన దేశభక్తి కలిగిన పునాదిరాళ్లుగా మారాలని బాల్యం నుంచే పిల్లల్లో దేశభక్తి బలమైన ఆశయాలు నిర్వహించుకునే ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని విద్యా సంస్థలకు వినమ్ర సూచన చేస్తూ ఈ కార్యక్రమం విజయవంతం అవడంలో సహకరించిన విద్యాసంస్థలకు మండల వాసులకు పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు,గొట్టుముక్కుల సంపత్ రావు, పుప్పాల రఘు,మడుగూరి సమ్మిరెడ్డి,అయిత రాంబాబు, అడిచర్ల రాజు,ముత్యాల రవీందర్,దాసరి భాస్కర్,ఉడుత కుమార్,కొమ్మిడి శ్రీనివాస్,ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, మడికొండ వెంకటేష్,దాట్ల వీరస్వామి, దామోదర్,అప్పని కొమరయ్య,మోటం శ్రీనివాస్,ఎల్లా గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి,వెంకటేష్,రాజు,బూతు అధ్యక్షులు నాగరాజు,రాకేష్,రాజిరెడ్డి, పోతుల విజయ్,బుర్ర సదానందం, సురేష్ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ పెంపు మహాసభకు ఈనెల 23వ తేదీన మందకృష్ణ మాదిగ బోధన్ కు రాక

**వీహెచ్ పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ**

**బోధన్, ఆగస్టు 14 ( జనంసాక్షి ) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆది ప్రకారం హామీ ప్రకారం వికలాంగులు చేయూత పెంచలను పెన్షన్లను పెంచాలని ఆ డిమాండ్ సాధనకు ఈనెల 23వ తేదీన బోధన్ పట్టణంలోని హాయ్ షా ఫంక్షన్ హాల్ లో ఉదయం 11 గంటలకు నిర్వహించే మహాసభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ రానున్నట్లు వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ స్పష్టం చేశారు. గురువారం బోధన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పార్టీ హామీ ప్రకారం వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్, చేయూత పెన్షన్దారులకు 4000 రూపాయలు పెన్షన్ తక్షణమే అమలు చేయాలనే ప్రధాన డిమాండ్ తో బోధన్ పట్టణంలో మహాసభను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య, ఎంఎంఎస్ జాతీయ నాయకురాలు యమున, జిల్లా కన్వీనర్ గుమ్ముట్టు పద్మ, బండారి పోశెట్టి, ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి, తాడెం అబ్బయ్య మాదిగ, బోధన్ మండల సీనియర్ నాయకులు,రవి,కుమార్, శేఖర్, యాదవ్ రావు, కిన్నెర మోహన్, రెడ్డి శ్యామ్, సాయిలు, జయరాం, బోధన్ డివిజన్ కుసంబంధించిఅన్నిమండలాలఎమ్మార్పీఎస్నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న ఆర్మూర్‌లో గురుకులాల స్పాట్ అడ్మిషన్లు

**గిరిజన సంక్షేమ గురుకులాల రీజినల్ కో ఆర్డినేటర్ గంగారామ్ నాయక్..**

**ఆర్మూర్, ఆగస్టు 14 ( జనం సాక్షి):**
గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ పరిధిలోని మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోగల గురుకులాల్లో పరిమిత సంఖ్యలో ఉన్న 5 నుండి 9 వ తరగతుల ఖాళీల భర్తీ కోసం ఈ నెల 18 న పెర్కిట్ లోగల చీమన్ పల్లి గిరిజన గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు ఆ సంస్థ రీజినల్ కో ఆర్డినేటర్ గంగారామ్ నాయక్.ఆర్మూర్ ప్రిన్సిపాల్ రామావత్నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన విద్యార్థులు మాత్రమే ఈ కౌన్సిలింగ్ అర్హులన్నారు. ఎంట్రెన్స్ టెస్ట్ మార్కులు, నియోజకవర్గ స్థానికత, డేట్ ఆఫ్ బర్త్ ఆధారంగా పూర్తి పారదర్శక పద్ధతిలో కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మాత్రమే కౌన్సిలింగ్ ఉంటుందని, ఆలస్యంగా వచ్చిన వారు కౌన్సిలింగ్ కు అనర్హులన్నారు. అనాథ గిరిజన విద్యార్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. బోనఫైడ్ ఆధారంగా డేట్ ఆఫ్ బర్త్, స్థానికత తీసుకుంటామన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్ తప్పకుండా తీసుకుని రావాలని తెలిపారు.

## కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరా చౌక్ నుండి బస్టాండ్ వరకు మాస్ క్యాండిల్ ర్యాలీ

బీజేపీ ఈసీ కుమ్మక్కు అయ్యి దేశంలో ఓటు చోరీకి పాల్పడ్డారని, ఈ విషయాన్ని మా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆధారాలతో బయటపెట్టి దేశం కళ్ళు తెరిపించారని, ఒకే ఇంట్లో దాదాపు 100 పైగా ఓట్లు నమోదు చేయడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో ఒకే వ్యక్తి ఐదు పోలింగ్ బూత్ లలో వేరు వేరు పేర్లతో ఓటు వేయడం జరిగిందని, జీవించి ఉన్న ఓటర్లను మరణించినట్లుగా చూపిస్తూ ఓటు అవినీతికి పాల్పడి బిజెపి గద్దెనెక్కడం జరిగిందని హర్యానాలో ఒక గ్రామానికి సంబంధించి ఓట్ల లెక్కింపు విషయంలో నేడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో భాగంగా తమ ముందు ఓట్లు లెక్కించాలని రిజిస్ట్రార్ ను ఆదేశించగా ఈవీఎం లలో పోలైన ఓట్లు లెక్కించిన అనంతరం ఓడిపోయిన జయంతి గెలిచినట్లుగా స్పష్టమైందని ఈ విధంగా సర్పంచ్ స్థాయి నుండి ఈసీ ఎన్నికల అవినీతికి పాల్పడిందని, అదేవిధంగా హర్యానాలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఎగ్జిట్ పోలీసు ఫలితాలు, ప్రముఖ దినపత్రికలు ఘోషించినప్పటికీ సర్వేలన్నీ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా చెప్పినప్పటికీ అక్కడ తీర్పు తలకిందులు అయ్యింది, ఈ విధంగా బిజెపి ప్రభుత్వంలో ఎన్నికల సంఘం అవినీతికి పాల్పడుతున్న విషయాన్ని ప్రజలందరికీ వివరించాలని అందులో భాగంగా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు జాతీయ స్థాయిలో ఉద్యమం చేపడుతూ నెల రోజుల పాటు గడప గడప కు తిరిగి సంతకాల సేకరణ ఉద్యమాన్ని చేపడతామని, ఓట్ల చోరీకి వ్యతిరేకంగా 5 కోట్ల



సంతకాల సేకరణ చేస్తామని, ఈనెల చివరి వారంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేసి బిజెపి ఈసి ఓటు చోరీకి పాల్పడిన విషయంపై ప్రతీక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల వద్దకు తీసుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎనిమిదేళ్ల సుదీర్ఘ పోరాటంలో చివరికి న్యాయమే గెలిచింది


- ప్రజల కోసం పనిచేస్తే తప్పుడు కేసులు ఇరికించి.. మాజీ ఎమ్మెల్యే పైశాచిక ఆనందం పొందాడు
- శ్రీపాద ఎల్లంపల్లి ఫేస్-2 బ్లాస్టింగ్ కేసు కొట్టివేస్తూ న్యాయస్థానం తీర్పు
- మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్ గౌడ్‌కు వేములవాడ న్యాయస్థానంలో ఊరట



**వేములవాడ (జనంసాక్షి):** ప్రజల సంక్షేమం కోసం పనిచేసినందుకు తప్పుడు కేసుల్లో జైలు పాలయ్యానని వేములవాడ మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో గురువారం వేములవాడ సివిల్ కోర్ట్ న్యాయస్థానం తుది తీర్పు వెల్లడించింది. ఎనిమి దేళ్ల పాటు న్యాయ పోరాటం చేసి, కోర్టుల చుట్టూ తిరిగిన రంగు వెంకటేశ్ గౌడ్‌కు తాజాగా న్యాయస్థానం అనుకూల తీర్పు ఇచ్చింది. సరైన ఆధారాలు లేకపోవడంతో వేములవాడ సివిల్ కోర్టు న్యాయమూర్తి గురువారం కేసును కొట్టి వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ తీర్పుతో ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. 2017లో వేములవాడ ఎంపీపీగా పని చేసిన వెంకటేశ్ గౌడ్, ప్రజల అవసరాల దృష్ట్యా వట్టెంల-నమిలిగుండు పల్లి శివారులో ఉన్న ఎల్లంపల్లి శ్రీపాద ఫేస్-2 కాలువలోని వరద నీటిని విడుదల చేయించారు. అయితే దినిని జీర్ణించుకోలేకపోయిన అప్పటి ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు, తన అధికారాన్ని ఉపయోగించి, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి మావోయిస్టులపై పెట్టే కేసుల మాదిరిగా తనపై తప్పుడు కేసులు పెట్టించినట్టు వెంకటేశ్ గౌడ్ ఆరోపించారు. ఈ కేసుల నేపథ్యంగా 45 రోజులు అన్యాయంగా జైలులో గడిపిన ఆయన, తాను అనుభవించిన ఆవేదనను గుర్తుచేసుకున్నారు. “న్యాయవ్యవస్థపై నమ్మకం ఉండకపోతే ఈ తీర్పు నన్ను న్యాయంగా నిరూపించేది కాదు,” అని ఆయన భావోద్వేగంగా మాట్లాడారు.ఈ తీర్పుతో న్యాయమే గెలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా 8 ఏళ్ల సుదీర్ఘ న్యాయ పోరాటంలో తన వెన్నంటి ఉన్న అనుచరులు ,కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రన్నింగ్ లారీ దోపిడీ కేస్ చేదన మధ్యప్రదేశ్ ముఠా ముగ్గురి అరెస్ట్

మద్యప్రదేశ్ రాష్ట్రం, మరియు %ూ%-5 దేవి సింగ్ సిసోడియా , తండ్రి: సలీం సిసోడియా, వయస్సు: 47 , కులం: కంజర్ భట్ ఎస్ టి, వృత్తి: కూలీ, నివాసం: ఇంటి.నెం: 37, వార్డ్ నెం.1, బేర కంజర్, పీపల్ రావల్, దేవాస్ జిల్లా, మద్య ప్రదేశ్ రాష్ట్రం అట్టి ముఠా సభ్యులలో ఐదుగురిలోని ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 3 మొబైల్ ఫోన్ లు, 1 బైక్, దాడి చేయడానికి ఉపయోగించే ఒక చాకు మరియు నేరం చేయునపుడు సీల్ కట్ చేసే చిన్న కట్టర్ ఒకటి స్వాధీనపర్చుకొనైనది. అట్టి పరారీలో ఉన్న మిగిలిన ఇద్దరు నిందితులను పట్టుకోవడానికి టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగినదని.అరెస్ట్ చేయబడిన నిందుతుల వివరాలుA3) రితిక్ ఝూంజ, తండ్రి: బలరాం ఝూంజ, వయస్సు: 26, కులం: కంజర్ భట్ ఎస్ టి, వృత్తి: కూలీ, నివాసం: ఇంటి.నెం.42, దానిఘటి పోస్ట్, అర్లవాడ, దేవాస్ జిల్లా, మధ్య ప్రదేశ్ రాష్ట్రం,%ూ%4)మాల్వియా దీపక్ కుమార్ అలియాస్ దీపక్, తండ్రి: రాజారం , వయస్సు: 30 సం.రాలు, కులం: మాల్వియ ఎస్సీ, వృత్తి: డ్రైవరు నివాసం: ఇంటి నెం.35,వార్డ్ నెం14, అర్నియా, ఫవ్ద ,సుంకోచ్ తాలూకా ,దేవాస్ జిల్లా, మద్యప్రదేశ్ రాష్ట్రం,A-5) దేవి సింగ్ సిసోడియా , తండ్రి: సలీం సిసోడియా, వయస్సు: 47, కులం: కంజర్ భట్ ఎస్టి, వృత్తి: కూలీ, నివాసం: ఇంటి.నెం: 37, వార్డ్ నెం.1, బేర కంజర్, పీపల్ రావల్, దేవాస్ జిల్లా, మద్య ప్రదేశ్ రాష్ట్రం.పరారీలో ఉన్న నిందుతుల వివరాలు: A1) ప్రదీప్ హుడా, A2) విమల్ సిసోడియా స్వాధీన పరుచుకున్న వస్తువులు: 1. ఒక పల్సర్ బైక్, 2. ఒక చాకు 3. మూడు మొబైల్ ఫోన్స్, 4. ఒక కట్టర్ ఇట్టి కేసు దర్యాప్తులో పాల్గొని హైవే పై దారి దోపిడి కేసులని ఛేదించిన కామారెడ్డి రూరల్ సీ.ఐ. ఎస్. రామన్, దేవునిపల్లి ఎస్సై బి.రంజిత్ , మాచారెడ్డి ఎస్సై ఎస్.అనిల్, పి ఎస్ సి రవికిరణ్, రామస్వామి, అరుణ్, బందగీస సి సి ఎస్ సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీకాంత్ మరియు పి.ఎస్ సిబ్బందిని కామారెడ్డి సబ్ డివిజనల్ పోలీసు అధికారి చైతన్య రెడ్డి మరియు జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.






# రైతులకు తప్పని యూరియా కష్టాలు

**జల్లు పూత దశలో మొక్కజొన్న పంటలు..**

**పిలకలు వచ్చే దశలో వరి పంటలు..**

**యూరియా అందక తీవ్రంగా నష్టపోతున్న అన్నదాతలు..**



**మేడిపల్లి, జులై 14 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లాలోని ఉమ్మడి మేడిపల్లి మండలం భీమారం, గోవిందారం, వల్లంపల్లి, మేడిపల్లి, పోరుమల్ల, గ్రామాలలో ప్రాథమిక సహకార సంఘాల పరిధిలో, ఆగ్రోస్ ల లో కూడా యూరియా కొరత తీవ్రంగా ఉండడం తో రైతులు తమ ఆవేదనని వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు సకాలంలో వర్షాలు పడుతుంటే మరోవైపు పంటలకు యూరియా బస్తాల కోసం రైతులు ఎదురు చూస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. ప్రభుత్వం వ్యవసాయ అధికారులచే ఏ యే పంటలకు ఎంత మోతాదులో ఎరువుల అవసరమో సరియైన ప్రణాళికలు చేయకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలోని గోదాంలలో, ఆగ్రోస్ ల లో ఎన్ని టన్నుల యూరియా బస్తాలు నిల్వ ఉంచాలో తెలియజేయక పోవడం చేత రైతులు తమ పంటల దిగుబడులు నష్టపోవలసి వస్తుంది. యూరియా బస్తాల లోడుతో వచ్చిన రోజున లారీల వద్ద రైతులు తమ వ్యవసాయ పనులు వదులుకొని ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆధార్ కార్డులు, పట్టా పాస్ బుక్కులు, చెప్పులు క్రమసంఖ్యలో ఉంచుతూ యూరియా బస్తాల కోసం గంటలు, రోజుల తరబడి ఎదురు చూస్తున్నప్పటికీని ఫలితం లేకుండా పోతుంది. అధికారులు ఒక్కో రైతుకు రెండు బస్తాలు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. వచ్చినవారు తమ పంటలకు సరిపడా లేక రానివారు మళ్లీ యూరియా బస్తాల లారీ ఎప్పుడు వస్తుందో అని ఎదిరిచూస్తున్నారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా తమ పంటలకు కావలసిన యూరియా బస్తాలను అందుబాటులో ఉంచాలని మేడిపల్లి, భీమారం మండలాల రైతులు కోరుతున్నారు.

## రాజీవ్ గాంధీ సద్భావనజ్యోతి యాత్రకు ఘన స్వాగతం పలికిన డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు

**కామారెడ్డి జిల్లా ఆగస్టు 14 (జనంసాక్షి):** రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్రకు స్వాగతం పలికిన డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస రావు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్ మద్దిచంద్రకాంత్ రెడ్డి పండ్ల రాజు రాజీవ్‌గాంధీ సద్భావన జ్యోతి యాత్ర కు కైలాస్ శ్రీనివాస్ మహమ్మద్ ఇలియాస్ ఘన స్వాగతం పలికారు. సిరిసిల్ల బైపాస్ రోడ్డు నుండి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు యాత్ర సాగింది. ఈ సందర్భంగా యాత్ర కాగడను అందుకొని, కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు.దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అని అన్నారు. రాజీవ్ హయాంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. దేశం సంఘటితం కోసం కృషి చేశారని కొనియాడారు.యువతకు 18 సంవత్సరాల్లోనే ఓటు హక్కు కల్పించడంలో ప్రత్యేక పాత్ర పోషించారని,ముఖ్యంగా పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, టెలికమ్యూనికేషన్స్, కంప్యూటర్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం వంటివి రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు.నేటి యువతరం ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, దేశ పురోగతికి పాటుపడాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ ర్యాలీలో గూడెం శ్రీనివాస్ రెడ్డి,భీమ్ రెడ్డి, సుతారి రమేష్, నౌసిలాల్, జనగామ రాజు, రాజా గౌడ్ , గుడుగుల శ్రీనివాస్ , ఐరేని సందీప్, సిరాజుద్దీన్, కన్నయ్య, గోనే శ్రీనివాస్, తేజ ప్రసాద్, సిద్ధిక్ ,





అజ్మత్, ప్రసన్న, రవీందర్ గౌడ్ , లడ్డు, బట్టు మోహన్ , జొన్నల నర్సింలు, అతిక్, ఖదీర్ , శంకర్ , హెూసన్న , ఎం కె,ప్రవీణ్ కుమార్ ,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఒత్తిడికి తలొగ్గిన ప్రభుత్వం

ఈ ఏడాది ఇప్పటివరకు ఎస్సారెస్పీ నిండలేదని పూర్తిస్థాయి నీటిమట్టం 80.5 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 45 టీఎంసీల జలాలే ఉన్నాయని, మిడ్ మానేరు, ఎల్ఎండీల్లోనూ జలాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని అన్నారు. ప్రధాన గోదావరిలో ప్రవాహాలే లేకుండా పోయాయని, మరోవైపు, ప్రాణహితలో లక్షల క్యూసెక్కులు దిగువకు తరలి పోతున్నాయని, మరోవైపు, గోదావరి బేసి న్లో, ముఖ్యంగా ఎస్సారెస్పీ ఆయకట్టులో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో పంటల సాగు మొదలుకాలేదు. నీళ్లను ఎత్తిపోయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నానా ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇదే విషయమై బీఆర్ఎస్ ఇటీవల ప్రభుత్వాన్ని నిలదీసి, 'కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసి నీటిని ఎత్తిపోసి మొదటి పంటకు నీరందించాలని, అప్పటివరకు ఈ ప్రభు త్వాన్ని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టబోమని, లక్షలాది మందితో కదిలి వచ్చి మోటర్లు ఆన్చేస్తాం. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన లక్ష్మీ బరాజ్ (మేడి గడ్డ)లోని 7వ బ్లాక్లో తలెత్తిన చిన్నపాటి సాంకేతిక లోపాన్ని, దానిపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదికను కాంగ్రెస్ ప్రభుత్వం సాకుగా చూపి, ఇన్ని రోజులు అనవవసర రాద్ధాంతం చేసి రైతులకు సాగు నీరు ఇవ్వలేదన్నారు..నీరందించి చూపుతం. ప్రజా బలం అంటే ఏమిటో చూపిస్తాం' అంటూ అల్టిమేటం జారీచేయడం వల్లే, కేసీఆర్ ఆదేశాల మేరకు, మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో మా బీఆర్ఎస్ శ్రేణులు ఇటీవల ఏకంగా కన్నెపల్లికి తరలివెళ్ళి, మోటర్లను ఆన్చేయాలని డిమాండ్ చేయడం వల్ల, ఒత్తిడితో కాంగ్రెస్ సర్కారు ఎట్టకేలకు కాళేశ్వరం ప్రాజెక్టులోని లింక్-2 మోటర్లను ఆన్ చేసిందని అన్నారు.ఇప్పుడైనా, ఎప్పుడైనా రైతుల పక్షాన పోరాడేది బిఆర్ఎస్ పార్టీనని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ తౌటు మురళి మాజీ సర్పంచ్ జవాజి శేఖర్ మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మరో ఆరు నెలల పాటు సహకార సంఘాల పదవీ కాలం పెంపు

**◆మంథని లో సిఎం, మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల చిత్ర పటాలకు పాలాభిషేకం**

**◆ రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

**మంథని, (జనంసాక్షి) :**
ఈ ప్రజా ప్రభుత్వంలో సహకార సంఘాల పదవి కాలం మరో ఆరు నెలలు పొడగించి మాపై ఎంతో బాధ్యతను పెట్టిందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. సహకార సంఘాల పదవి కాలం మరో ఆరు నెలలు పొడగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉతర్వులు జారి చేసిన సందర్భంగా గురువారం సాయంత్రం మంథని సహకార సంఘం పాలవర్గ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ల చిత్ర పటాలకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సంఘ పాలకవర్గ సభ్యులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లడుతూ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని సంఘ వ్యాపారాన్ని ద్విగ్విజయంగా సాగిస్తూ సభ్యులు, రైతుల అవసరాలను తీర్చడం జరిగిందని అన్నారు. గ్రామగ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను దళారుల భారి నుంచి కాపాడటం తో పాటు ధాన్యం లో ఎలాంటి కోతలు లేకుండా ప్రభుత్వ మద్దతు ధరను అందిచడం తో పాటు సన్న వడ్ల కు క్వింటాల్ కు రూ.500 బోనస్ అందిచామని తెలిపారు. అంతే కాకుండా రైతుల కు రూ.2లక్షల రుణ మాఫీ చేశామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయిస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా సంఘ సభ్యుల వ్యవసాయ పెట్టుబడుల అవసరాలను తీర్చేందుకు సకాలంలో సభ్యులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను అందజేసి వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నామని తెలిపారు. సంఘ పరిధిలోని నాగారం గ్రామ శివారు, నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు ప్రక్కనే 3ఎకరాల 20గుంటల భూమిని కొనుగోలు చేసి రైస్ మిల్లు నిర్మాణానికి తగు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. అలాగే గుంజపడుగు గ్రామా శివారులోని 4 ఎకరాల ప్రభుత్వ స్థల%శీ%లో పిఎం కుసుమ్ ద్వారా రూ.3.50 కోట్లతో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు టెండర్లు పూర్తి చేసుకొని ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ సోలార్ ప్లాంట్ ద్వారా సంవత్సరానికి రూ.50 లక్షల ఆదాయం సంఘానికి సమకూరుతుందని అన్నారు. మరో ఆరు నెలల పదవీ కాలాన్ని పెంచి మాపై ఎంతో బాధ్యతను పెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, శాసన సభ వ్యవ హారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, టిజిక్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావులకు ఈ సందర్భంగా మా సంఘ పాలకవర్గం, రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఇన్ని రోజులు సంఘం అభివృద్ధికి సహకరించిన సభ్యులు, రైతులు, అధికారులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృత్షతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు పెద్దిరాజు ప్రభాకర్, సిరిమూర్తి ఓదెలు, గడ్డం పోచం, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ-మొండయ్య, ఉడుత మాధవి-పర్వతాలు యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

